RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 32 పేజీలు: 08 బుధవారం 16 జులై 2025

# పెట్టుబడిదారులూ.. మీ మద్దతు కావాలి

## ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్



ప్రజా గొంతుక డెస్క్ ప్రపంచ నగరాలతో పోటీ పడేలా అభివృద్ధి చెందాలన్నదే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ 10 శాతం సహకారం అందించాలని, ఆ దిశగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పుకొచ్చారురాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. ఐటీ, ఎలక్ట్రిక్ వెహికిల్స్, ఫార్మా, బయో సైన్సెస్‌లతో పాటు ఇతర రంగాల్లో పెట్టుబడులతో ముందుకొచ్చే పారిశ్రామిక వేత్తలకు అన్ని విధాలుగా ప్రోత్సాహాన్ని అందిస్తాం. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పెట్టుబడులకు చైనాకు ప్రత్యామ్నాయంగా పారిశ్రామిక రంగం భారత్ వైపు దృష్టి సారించగా, అందుకు అత్యుత్తమ గమ్యస్థానంగా తెలంగాణ ఉండాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీ పడాలన్నది మా ఆలోచన. 2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని నిర్దేశించగా, అందులో తెలంగాణ నుంచి 10 శాతం మేరకు కంట్రిబ్యూట్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నిర్దేశిత గడువు నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలని లక్ష్యంతో పెట్టుకున్నాం" అని అన్నారు.




## హైదరాబాద్ ఓగేమ్ ఛేంజర్

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ అభివృద్ధికి హైదరాబాద్ ఒక గేమ్ ఛేంజర్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు.పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుందని, త్వరలో గ్రీన్ పవర్ అందించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని చెప్పారు. హైదరాబాద్‌లో అనుకూలమైన వాతావరణం, నైపుణ్యం కలిగిన ఉద్యోగులు, అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్డు పెట్టుబడులకు అత్యంత అనుకూలమని ఆయన వివరించారు. స్కిల్ యూనివర్సిటీలు, అంబేద్కర్ నాలెడ్జి సెంటర్లు, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసే పథకాలు అమలవుతున్నాయని అన్నారు.



## భూమిపైకిశుభాంశుశుక్లా

ప్రజా గొంతుక డెస్క్ అంతరిక్షంలో18 రోజుల పాటు ప్రయాణించి, అమెరికా కాలిఫోర్నియా తీరంలో విజయవంతంగా భూమిపైకి తిరిగొచ్చారు  శుభాంశుతో పాటు మరో ముగ్గురు అంతరిక్షయాత్రికులు డబ్లిన్ సమీపంలోని సముద్రంలో ల్యాండయ్యారు

## త్వరలో వచ్చేది మన ప్రభుత్వమే

ప్రజా గొంతుక డెస్క్ మాజీ సీఎం జగన్ మాట్లాడుతూతమ ప్రభుత్వం త్వరలోనే వస్తుందన్నారు.అయితే.. అప్పటిలోగా.. తాను రైతుల పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తానని జగన్ రైతులకు హామీ ఇచ్చారు. తాను గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లిన తర్వాతే.. అక్కడి రైతులకు మేలు జరిగిందన్నారు. అలాగే.. తాను చిత్తూరులోని మామిడి యార్డుకు వెళ్లాకే.. అక్కడి రైతులకు ధరలు పెంచారని.. రూ.260 కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తాను మళ్లీ రైతులకు ఏ కష్టం వచ్చినా బయటకు వస్తానన్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతానని చెప్పారు






## హిందీపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

ప్రజా గొంతుక డెస్క్ ఉమ్మడి ఏపీ అభివృద్ధిలో పీవీ పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. 17 భాషలు నేర్చుకున్న పీవీ నరసింహారావు సీఎంగా, ప్రధానిగా, కేంద్రమంత్రిగా సేవలుఅందించారన్నారు.హిందీ నేర్చుకోవాలంటే మనం హిందీ ఎందుకు నేర్చుకోవాలని అడుగుతున్నారని,కానీ పీవీ నరసింహారావు 17 భాషలు నేర్చుకున్నాడని అన్నారు.

## పిల్లల ఆధార్‌ను అప్‌డేట్ చేయండి..



ప్రజా గొంతుక డెస్క్ పిల్లల తల్లిదండ్రులు ఆధార్‌ను అప్‌డేట్ చేయాలని ఎలక్ట్రానిక్స్ అండ్ సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ మంగళవారం సూచించింది. ఈ మేరకు మంత్రిత్వశాఖ ఓ ప్రకటన జారీ చేసింది. తల్లిదండ్రులు, సంరక్షకులు ఎవరైనా ఆధార్ కేంద్రానికి వెళ్లి పిల్లల ఆధార్ వివరాలను అప్‌డేట్ చేయవచ్చని పేర్కొంది. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలు ఉంటే ఫొటో, పేరు, పుట్టిన తేదీ, జెండర్, చిరునామా వంటి వివరాలను మాత్రమే ఆధార్‌లో నమోదు చేస్తారని పేర్కొంది. పిల్లల వేలిముద్రలు, ఐరిస్ తీసుకోరని చెప్పింది.పిల్లల వయసు ఐదేళ్లు దాటిన వెంటనే వేలిముద్రలు, ఐరిస్‌తో పాటు ఫొటోను సైతం ఆధార్‌లో అప్‌డేట్ చేయించాలని చెప్పింది. ఈ అప్‌డేట్ ఐదు నుంచి ఏడేళ్ల లోపు పిల్లలకు పూర్తిగా ఉచితమని.. ఏడు సంవత్సరాల తర్వాత అప్‌డేట్ ప్రక్రియ పూర్తి చేసేందుకు రూ.100 వసూలు చేయనున్నట్లు చెప్పింది.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 16 జూలై 2025



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

## అందజేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 15:మెదక్ జిల్లా.శివంపేట మండలం,చిన్న గొట్టిముక్కల గ్రామంలో మోసిన్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు, మండల తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త అలాగే ఆ కుటుంబానికి వారి సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్, మాజీ ఎంపిటిసి నర్సింగరావు , పట్నం శ్రీనివాస్, షేక్ బషీర్, వడ్ల పాపయ్య చారి, గౌస్, జాంగిర్, సలీం, మణి గౌడ్, పట్నం రాహుల్, శివకుమార్, అఫ్రోజ్, దినేష్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# విలేకరుల సమావేశంలో పాల్గొన్న..... ఎమ్మెల్సీ.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జులై:15నల్లగొండ జిల్లా: మిర్యాలగూడ నియోజకవర్గం.బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో.ఏర్పాటుచేసిన. విలేకరుల సమావేశంలో.జిల్లా పార్టీ అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు, రమావత్ రవీందర్ కుమార్ నాయక్, మరియు మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావుతో కలిసి పాల్గొన్న,నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డిఈ సమావేశంలో.మాజీ శాసనసభ్యులు, తిప్పన విజయసింహారెడ్డి, మాజీ నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతారెడ్డి శ్రీనివాసరెడ్డి,మరియు మాజీ ఎంపీపీలు,మాజీ జెడ్పిటిసిలు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కవిత బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

## తీన్మార్ మల్లన్న పై దాడిని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల మంగళవారం తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడిని ఖండిస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసినారు బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న అనుచిత వాక్యాలు చేశాడు అని చెప్పి తెలంగాణ జాగృతి కార్యకర్తలు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆఫీస్ పై దాడి చేయడాన్ని బీసీ సమాజం పై దాడిగా భావిస్తున్నాం ప్రజాస్వామ్యంలో దాడులు చేయడం మన సంస్కృతి కాదు మల్లన్న పై దాడికి ఉసిగొలిపిన జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత బేషర్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం తీన్మార్ మల్లన్న పార్టీ పెడితే మా పప్పులు ఉడకవని అన్న ఉద్దేశంతో దాడికి పాల్పడిందని భావిస్తున్నాం ఇలాంటి ఘటన పునరావృత్తం అయితే కలవకుంట్ల కవిత బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదు అని హెచ్చరిస్తున్నాం. తీన్మార్ మల్లన్నకు బీసీ సమాజం అండగా నిరుస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో తుల మధుసూదన్ రావు, శాఖ పురం భీమ్సేన్, గజ్జెల్లి వెంకన్న, చంద్రగిరి చంద్రమౌళి, ఆరెంధుల రాజేశం, వేముల అశోక్, శాఖ పురం కోటేశ్వరరావు, కీర్తి బిక్షపతి, అంకం సతీష్, నగునూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు..

# నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్‌గా సత్యనారాయణ రెడ్డి,



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :- నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యాయుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆవిర్భవించింది. 25 ఉపాధ్యాయ సంఘాల భాగస్వామ్యంతో మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో దీనిని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఆర్గనైజింగ్ కన్వీనర్ రూపుజిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ మంగళవారం వెల్లడించారు.ఉపాధ్యాయ జేఏసీ జిల్లా చైర్మన్ గా సత్యనారాయణ రెడ్డి, గౌరవ చైర్మన్ గా జిహెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ జనరల్గా డాక్టర్ శ్రీధర్ శర్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు విజయ్ కుమార్ వెల్లడించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతానికి ఉపాధ్యాయ జేఏసీ పనిచేస్తుందని జేఏసీ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, గౌరవ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ కన్వీనర్ విజయ్ కుమార్ లు తెలిపారు.విద్యారంగ అభివృద్ధికి, పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వ విధి విధానాలను అమలు చేసేందుకు జేఏసీ పనిచేస్తుందని తెలిపారు. అనంతరం డిఇఓ రమేష్ కుమార్ ను డిఇఓ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయ జేఏసీ నూతన కమిటీని డిఇఓ అభినందించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుకు నూతనంగా ఏర్పడిన ఉపాధ్యాయ జేఏసీ ప్రత్యేకంగా కృషి చేయాలని డిఇఓ సూచించారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తేనే ప్రభుత్వ ఉపాధ్యాయులకు మనుగడ ఉంటుందని డిఈఓ ఈ సందర్భంగా తెలిపారు.డీఈఓ కార్యాలయంనుండిఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని డిఈవో హామీ ఇచ్చారు.సహకార వాతావరణంలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు కలిసి పనిచేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యారంగంలో మరింత అభివృద్ధి సాధించవచ్చునిచెప్పారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లాలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలు విద్యావ్యవస్థ బలోపేతం చేయడం కోసం దాదాపుగా 25 సంఘాలకుపైగా ఒకే తాటిపైకి వచ్చి జాయింట్ యాక్షన్ కమిటీగా (జేఏసీ) గా ఏర్పడడం జరిగింది ఈ జాయింట్ యాక్షన్ కమిటీ ద్వారా జిల్లాలో ఉన్నటువంటి అనేకమైన సమస్యలను పరిష్కారం చేస్తూ విద్యావ్యవస్థను బలోపేతం చేయడం కోసం ఏర్పడినటువంటి నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యాయ జేఏసీ గౌరవ చైర్మన్ గా గజిటెడ్ హెడ్మాస్టర్ సంఘం అధ్యక్షులు జె శ్రీనివాసరెడ్డి,జేఏసీ చైర్మన్ గా పిఆర్టియుఎస్ అధ్యక్షులు డి సత్యనారాయణ రెడ్డి,సెక్రటరీ జనరల్ గా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ శర్మ ,జాయింట్ సెక్రటరీగా ఎస్టియుటిఎస్ అధ్యక్షులు మురళి,ఆర్గనైజింగ్ కన్వీనర్,ఆర్ యు పి పి టి ఎస్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్,కోశాధికారిగా బీసీటీఏ ప్రధాన కార్యదర్శి సి.వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా తపస్ జిల్లా అధ్యక్షులు డి రాజారెడ్డి,డిటియు అధ్యక్షులు గుడిపల్లి నిరంజన్,కో కన్వీనర్లుగా డిటిఎఫ్ సభ్యులు జి శ్రీనివాస్,పిఆర్టి యు టిజి జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, ఎస్జిటియు జిల్లా అధ్యక్షులు విశ్వేశ్వర్ రెడ్డి, పెటాటిఎస్ అధ్యక్షులు యాదయ్య గౌడ్,టియుటిఎఫ్ అధ్యక్షులు రవీందర్ , టిజిపిడి పీఈటి అధ్యక్షులు నిరంజన్ యాదవ్,బిటిఏ సభ్యులు వెంకటేష్, టీఎస్ పిటిఏ అధ్యక్షులు బోరెల్లి రాజు, టిఆర్టిఎఫ్ రమేష్,స్పెషల్ ఎడ్యుకేషన్ సభ్యులు మహేష్,తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జేఏసీ ఆర్గనైజింగ్ కన్వీనర్ ఆర్యుపీపిటి ఎస్ అధ్యక్షులు విజయకుమార్ తెలియజేయడం జరిగింది. నాగర్ కర్నూలు జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# పూసపాటి అశోక్ గజపతి రాజును గోవా గవర్నర్గా నియమించడంపై హర్ష వ్యక్తం.

మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దోమల వెంకటయ్య యాదవ్. (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):మర్రిగూడ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమల వెంకన్న మాట్లాడుతూ, కేంద్ర మాజీ మంత్రి టీడీపీ సీనియర్ నాయకులు పూసపాటి అశోక్ గజపతిరాజును గోవా గవర్నర్గా నియమించడంపై టిడిపి మర్రిగూడ మండల అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ ఒక ప్రకటనలో హర్ష వ్యక్తం చేయడం జరిగింది. పూసపాటి గజపతి రాజు గోవా గవర్నర్గా నియమించేందుకు కృషిచేసిన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ తరఫున దోమల వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్య, మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య, మర్రిగూడ గ్రామ శాఖ అధ్యక్షులు గుణ గంటి శ్రీరాములు, గ్రామ కార్యదర్శి దేవరకొండసత్తయ్య, బీసీ సెల్ అధ్యక్షులు కాసర్ల అంజయ్య, ఉపాధ్యక్షులుగొల్లపూడి చిన్న, వంగాల సత్యనారాయణ రెడ్డి, వీరమల్ల మల్లేష్, వరికుప్పల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్-ఏ లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 గాజులరామారం డివిజన్ లో శ్రీరామ్ నగర్ -ఏ కాలనీవాసుల విన్నపం మేరకు ఇబ్బందికరంగా మారిన శ్రీరామ్ నగర్ బస్టాప్,అంబేద్కర్ విగ్రహం ప్రక్కన నుండి ఎచ్ఎంటి స్థలం వరకు నూతన సిసి రోడ్డు ఏర్పాటు కొరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సంబంధిత అధికారులతో మాట్లాడి 49 లక్షలతో నూతన సిసి రోడ్లు మంజూరు చేపించారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ శ్రీరామ్ నగర్-ఏ లో నూతన సీసీ రోడ్లు మంజూరైన సందర్భంగా మంగళవారం బస్తీవాసులతో కలిసి పర్యవేక్షించారు. కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ....శ్రీరామ్ నగర్-ఏ లో 49 లక్షలతో సిసి రోడ్లు మంజూరైన సందర్భంగా మంగళవారం ఆయా బస్తిలలో పర్యటించడం జరిగిందన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అన్ని డివిజన్ లలో అభివృద్ధి పనులు దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు.అనునిత్యం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేస్తున్న ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు నియోజకవర్గం ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన సుభిక్షంగా నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మల నందుగౌడ్, శ్రీనివాస్ గుప్తా, రమేష్ గౌడ్, రాంచంద్రయ్య, విశ్వనాథ్, బాలయ్య, మహేష్, సత్యమ్మ, బందేల్లి, నజీర్ షేక్, గంగమ్మ, సురేష్, రవి, లక్ష్మణ్, గుమస్తా మధు, రఘురెడ్డి గార్లతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# టి సి ఏ కు అధికారాలు ఇవ్వండి.

## మంచిర్యాల జిల్లా క్రికెట్ అసోసి యేషన్ ఇన్చార్జి పైడిమల్ల నర్సింగ్






ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మంగళవారం బెల్లంపల్లి జూలై 15: మంచిర్యాల జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఇన్చార్జి పైడిమల్ల నర్సింగ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ పూర్తిగా అవినీతిలో కూరుకపోయినందువల్ల తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కు అధికార పగ్గాలను అప్పగించాలని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు 170 కోట్ల రూపాయల అవినీతి కి పాల్పడినందువల్ల క్రికెట్ అసోసియేషన్ నిజాయితీ బయటపడిందని ఆయన విమర్శించారు. బీసీసీఐ ప్రతి ఏడాది 100 కోట్ల రూపాయలను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కు అందజేస్తుందని అయితే ఈ నిధులను తెలంగాణలోని ఏ జిల్లాలో కూడా ఖర్చు చేయలేదని ఒకవేళ ఖర్చు చేస్తే ఏ జిల్లాలో టర్ఫ్ పిచ్ లను ఏర్పాటు చేశారు ఎక్కడ మ్యాట్లు, నెట్లు ఏర్పాటు చేశారు ఎంతమంది క్రీడాకారులకు శిక్షణ కార్యక్రమాలు ఇప్పించి వారిని పైకి తీసుకువచ్చారు చెప్పాలని ఆయన కోరారు. హెచ్. సి. ఏ మారుమూల ప్రాంతాల క్రీడాకారులను అసలు పట్టించుకోలేదని నిధులను వారే అవినీతికి పాల్పడి దుర్వినియోగం చేశారని పైడిమల్ల నర్సింగ్ విమర్శించారు. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కు అధికారం అప్పజెప్పితే తాము క్రీడాకారుల అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసి వారిని అభివృద్ధిలోకి తీసుకు వస్తామని జిల్లాలలో క్రీడా అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఆయన అన్నారు.అందువల్ల ఇప్పటికైనా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కు అధికార పగ్గాలను అప్పజెప్పాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా టి.సి.ఏ.కో ఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు, కోచ్ లు జాడి శేఖర్,గౌతమ్ పాల్గొన్నారు.

# భద్రతా లోపాలపై చర్యలు తీసుకోవాలి:



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం,ఎయిర్పోర్ట్ గేటు సమీపంలో ఉన్న కపిల్ చిట్ ఫండ్ సంస్థ ఎదురుగా ఉన్న రాక్ స్టోన్ క్రషర్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుడి మృతితో తీవ్ర ఆవేదన నెలకొంది.ఒడిషా రాష్ట్రానికి చెందిన వికాస్ (25) అనే యువకుడు,రంగనాయకుల కాలనీలో నివాసముంటూ,క్రషర్ పరిశ్రమలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తూ,జూలై 14 రాత్రి కంపెనీ వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు.ఈ ఘటనపై ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బి.దత్తు నాయక్ మండిపడి స్పందించారు.కార్మికులకు కనీస భద్రత కల్పించకుండానే,నిబంధనలను పాటించకుండా, వారి ప్రాణాలను గాలికి వదిలేస్తున్న యాజమాన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మధ్యవర్తిత్వంతో యాజమాన్యంతో జరిగిన చర్చల్లో, మృతుని కుటుంబానికి రూ. 6.50 లక్షల నష్టపరిహారం, అదనంగా యాక్సిడెంట్ వాహనం ద్వారా ఇన్సూరెన్స్ పరిహారం కూడా అందిస్తామని హామీ ఇచ్చారు.బి.దత్తు నాయక్ అన్నారు,కార్మికుల రక్షణ నేడు అనవసరం కాదు, అవసరం. సేఫ్టీ లేకుండా ఒక్కరికైనా నష్టం జరిగినా, దానికి బాధ్యత వహించాల్సిన వారు తప్పించుకోలేరు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.



## నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు కొనసాగుతున్న వరద ప్రవాహం...

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జులై: 15నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు కొనసాగుతున్న వరదప్రవాహం ఇన్ ఫ్లో 64511క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 1650 క్యూసెక్కులు.ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం: 590.00 అడుగులు.ప్రస్తుత నీటి మట్టం 556.00అడుగులు.పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312,0450 ప్రస్తుత నీటి నిల్వ 223.1910 టీఎంసీలుగా ఉంది

# తెలంగాణ వస్తే బాగుపడుతాం అనుకున్నాం కానీ జూటా మాటలు మోసపు వాగ్దానాల తో బాధపడుతున్నాం



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మంగళవారం మందమర్రి సింగరేణి డిస్పెన్సరీ దగ్గర హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ మీడియాతో మాట్లాడుతూ సింగరేణి యాభైఏండ్ల ప్రయాణంలో 1975 నుండి 2025 వరకు ఇంత దుస్థితిలో సింగరేణిని ఎన్నడూ చూడలేదని వాపోయారు.తెలంగాణ వస్తే బాగుపడుతం అనుకున్నం కానీ బాధపడుతున్నం.మభ్యపెడుతూ పబ్బంగడుపుతున్న గుర్తింపు %ౘ% ప్రభుత్వ (ప్రాతినిధ్య) సంఘాలు ఇప్పటికైనా హక్కుల పరరక్షణకు పాటుపడాలన్నారు.. కొత్త గనులు తెస్తాం తెస్తాం అంటూ బారాసాల్ గడిశినయ్అవన్నీ వట్టిమాటలుగనులు అలాటుమెంటు చేపిస్తమంటే సింగరేణికార్మికులు జేజేలు కొడతరు కానీఇదేమాట పన్నెండేండ్లనుండి చెప్పి చెప్పి కార్మికుల మభ్యపెడుతున్నారు తెలంగాణ వచ్చినంక ఇంతవరకు ఒక్క కొత్త గని రాలేదు.స్వంత ఇంటి పథకం అంటే నిజమే అనుకున్నం కానీ అది ఎన్నికల కుతంత్రమే అయ్యింది.ఎవ్వలకు జాగలు డబ్బులివ్వకున్నా ఎవ్వరిక్వార్టర్ వాల్లకిస్తే అదేపదివేల. సింగరేణి కార్మికుడు బార్డర్ల సైనికుడని ఇన్ కం టాక్స్ రద్దుచేస్తమంటే వారెవ్వా తెలంగాణ ప్రభుత్వం అనుకున్నం కానీ మనకివ్వాల్సిన బకాయిలు కూడా 40 వేలకోట్లు ఎగనామం పెట్టరనుకోలే తెలంగాణ వచ్చినంక మనదేకదా ప్రభుత్వం ఇంకమనకేం దోఖా లేదనుకున్నం కానీ పన్నెండేండ్లనుండి ఒక్కగనికూడా కొత్తది రాలే సగంగనులను మూసేసింద్రునూతనంగా జి.పి.రావ్ %ౘ% ఎన్టీఆర్ హయాంలో ఇచ్చినట్టు రన్నింగ్ తో పనులిస్తరనుకున్నం కానీ లక్షాఇరవై వేలనుండి మూడోవంతు నలభైవేలకు కుదిస్తరనుకోలేదు.సింగరేణి కొత్తగా థర్మల్ , సోలార్ లో మరియు ఇతర రంగాల్లో ప్రవేశిస్తుంటే కార్మికులను సింగరేణి కార్మికులనే నియమిస్తరనుకున్నాం కానీ కాంట్రాక్టు కార్మికుల నియమిస్తరనుకోలేదు.. క్వార్టర్లు , డిప్టేషన్ , ప్రమోషన్లు , మెడికల్ పారదర్శకంగా ఉంటాయని నమ్ముకున్నాం కానీ అమ్ముకుంటారని అనుకోలేదు.అవినీతి అంతమైతదనుకున్నాం కానీ డీజిల్లో , ఓ.బీ. లో , గ్రేడ్లలో , కాంట్రాక్టుల్లో చివరకు ప్రమోషన్లలో కూడా అవినీతి దందానే రాజ్యమేలుతుందనుకోలేదు విజిలెన్స్ పేరుతో మెడికల్ ఆపడం హాస్యాస్పదమని వారన్నారు.మెడికల్ ఇన్వాలిడేషన్ ఏ ఏరియాలో వారిని ఆ ఏరియాలో చేస్తే అవినీతికి చోటుండదని వారు సూచించారు. యువ కార్మిక బిడ్డలారా మేల్కొనండి హెచ్ఎంఎస్ లో చేరి మన హక్కుల పరిరక్షణకు సిద్ధంకండని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ మందమర్రి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జే. శ్రీనివాస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి , కేంద్రనాయకులు తిప్పారపు సారయ్య ,వెల్దిసుదర్శన్ , జెల్లిరాజేష్ , ప్రదీప్ , చొప్పరి రామస్వామి , తదితరులు పాల్గొన్నారు.

## లక్షట్ పేట్ ఎమ్మార్వో కార్యాలయంలో రేషన్ కార్డు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మంగళవారం లక్షెట్టీపేట్ ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు కలెక్టర్ కుమార్ దీపక్ తొ కలిసి ఎమ్మార్వో కార్యాలయంలో మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసినారుఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ ఒక్కొక్కరికి ఉచితంగా 6 కిలోల సన్న బియ్యం.సంక్షేమ పాలన అందిస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వాదం ఇస్తున్న ప్రజలందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేసినారుఈ కార్యక్రమంలో అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు లబ్దిదారులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

ప్రజా గొంతుక న్యూస్/చ్నీటుప్పల్చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డు 13,వ వార్డు వెంకటరమణ కాలనీలోవ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కు చేతుల మీదుగా సిసి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, బత్తుల విప్లవ్, మోగుదాల రమేష్, వర్కాల కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ బొడిగె బాలకృష్ణ, అంతటి బాలరాజ్, సంధగల్ల సతీష్,పాక చిరంజీవి, మాజీ సర్పంచ్ బొంగు జంగయ్య, తూర్పునూరు రవి గౌడ్, ఆంజనేయులు చారి,గోపాల్,గోవింద్,వెంకటేశం,బాబు,రమేష్ గంగారం,నాగేష్ మల్లేష్, శీను తదితరులు పాల్గొన్నారు.




## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 15 (ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా మంగళవారం ధరూర్ మండలంలోని ఉప్పేరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం-ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో ఆరోగ్య సిబ్బంది హాజరు రిజిస్టర్, ప్రసవాల రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, తదితర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి రిజిస్టరులో సక్రమంగా పూర్తి వివరాలతో నమోదు చేయాలని సూచించారు. ఆసుపత్రికి ప్రతి రోజు రోగులు ఎంతమంది వస్తున్నారు, ఇన్ పేషంట్స్ వివరాలను వైద్య సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని, విధుల్లో సమయపాలన కచ్చితంగా పాటించాల్సిందిగా ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన కల్పించి, గర్భిణుల నార్మల్ ప్రసవాలు నిర్వహించి, ప్రసవాల సంఖ్యను గణనీయంగా పెంచాలని ఆదేశించారు.



## మన అమ్మ హాస్పిటల్ లో రెండు అరుదైన శస్త్ర చికిత్సలు



మన అమ్మ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్,(జులై 15)సూర్యాపేట: సూర్యాపేట మండల పరిధిలోని యండ్లపల్లి గ్రామానికి చెందిన లక్ష్మమ్మ అనే మహిళా గత కొన్ని సంవత్సరాలుగా కాలికి వెరికోస్ అల్సర్ తో బాధపడుతుండడంతో సూర్యాపేట పట్టణంలోని మన అమ్మ హాస్పిటల్ ను సంప్రదించగా అపోలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అజయ్ వాస్క్యులర్ సర్జన్ సూర్యాపేట లో మొట్టమొదటి సారిగా కోతల్లేకుండా , బ్లీడింగ్ లేకుండా లేజర్ అబ్లేషన్ పద్ధతిలో శస్త్రచికిత్స నిర్వహించారు. పేషెంట్ మొదటి రోజే తిరిగి సాధారణ స్థితిలో నడవగలిగినట్లు మన అమ్మ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ , వైద్యురాలు డాక్టర్ సుప్రజ మంగళవారం వెల్లడించారు. రెండో శస్త్ర చికిత్సచిన్నతనం నుంచి నాలుక అతుక్కుని ఉన్నటువంటి మహిళ కి కోత లేకుండా, బ్లీడింగ్ లేకుండా లేజర్ చికిత్స ద్వారా మన అమ్మ డెంటల్ హాస్పిటల్ లో డాక్టర్ రుక్మిణి చిత్ర సూర్యాపేట లో మొట్ట మొదటి నోటి క్యాన్సర్ స్పెషలిస్ట్, డాక్టర్ వినయ్ సర్జరీ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు మన అమ్మ ఆస్పత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ తెలిపారు.




## ప్రభుత్వ పాఠశాలలో సమస్యలతో కూరుకపోతున్న వైన్యం...

.-జోగులాంబ గద్వాల జిల్లా బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 15 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బాలుర ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు బడి బయటకు వచ్చి మాకు మూత్రశా లలు , తినే అన్నంలో నాణ్యత పాటించడం లేదని విద్యార్థులు బీఆర్ఎస్వి విద్యార్థి విభాగం అధ్యక్షులు మాజ్ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది .. ఎన్నోసార్లు విద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ఫలితం లేదని విద్యార్థులు తెలియజేస్తా ఉన్నారు. మా సమస్యలు ఎవరికి చెప్పాలో తెలియక ఇబ్బందులకు గురవుతు న్నామని విద్యార్థులు ఆరోపి స్తున్నారు.బీఆర్ఎస్వి తాలూకా అధ్యక్షులు మాజ్ మాట్లాడుతూ..మేము బడిబాట నిర్వహించిన సమయంలో ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి ఎన్నో సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని , బాలికలు ఎక్కడికి వెళ్లాలో తెలియక ఇబ్బంది పడుతున్నారని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం వదిలేసిందని పట్టించుకునే నాధుడే లేడని వారు ఆరోపించారు. విద్యాధికారులు వెంటనే ప్రతి పాఠశాలలను సందర్శించి మౌలిక వసతులు , మూత్రశాలలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్.



## ఘనంగా మాజీ జెడ్పిటిసి కాశపోగు రాజు 39జన్మదిన వేడుకలు ...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 15 ( ప్రజా గొంతుక ):జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మాజీ జెడ్పిటిసి కాశ పోగురాజు జన్మదిన వేడుకలు అల్లంపూర్ చౌరస్తాలోని టోల్గేట్ దగ్గర తన కార్యాలయంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ సన్మాన కార్యక్రమం ఘనంగా జరపడం జరుగుతుంది ఈ సందర్భంగా కాశ పోగు జాన్ మాట్లాడుతూ ఎప్పుడు ఏ అవసరం వచ్చినా వెంటనే స్పందించే హృదయం ఉన్నవాడని అలాగే ప్రజా సమస్యలపై పోరాడేవాడని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయుష్ ఆరోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో ఒక ఉన్నతమైన పదవిలో ఉండాలని మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కురుమన్న ఆంజనేయులు మతిన్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 16 జులై 2025

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి దుగ్గొండి మండలంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అవలంబిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుంది.అందులో భాగంగా దుగ్గొండి మండలం గుడ్డేలుగులపల్లి గ్రామం నుంచి బిఆర్ఎస్,బిజెపి పార్టీలకు చెందిన 9 కుటుంబాలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి దొంతి మాధవ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై హనుమకొండలోని ఆయన స్వగృహంలో గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ పాలన నడుస్తుందన్నారు.తనను నమ్మి వచ్చిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని,ప్రజా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని నర్సంపేట నియోజకవర్గంలో అర్హుడైన ప్రతి లబ్ధిదారుడికి అందే వరకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీలో చేరిన వారు ఏడ్దే బాపూరావు పేరం రాజు వేల్పుల అశోక్ వేల్పుల నాగరాజు వేల్పుల సిద్దు తౌట్ రెడ్డి రాజిరెడ్డి కొమాండ్ల రాజేందర్ నల్ల సంజీవ మంద కుమారస్వామి గారాలు చేరినారు ఈ కార్యక్రమానికి హాజరైన మండల నాయకులు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డిగారు దుగ్గొండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చుక్క రమేష్ గారు దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరు కిరణ్ రెడ్డి గారు మండల కోశాధికారి జంగిలి రవి మరియు గుడ్డెలుగులపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు జంగిలి నగేష్ మరియు తౌట్రూరు నర్సయ్య జంగిలి రాజు జంగిలి రమేష్ తౌట్రూర్ రవి తౌట్రుర్ రామన్న గుండెకారి సునీల్ పొగాకు మోహన్ పిఎసిఎస్ దుగ్గొండి మాజీ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు

ఆశ్రయ్ ఆకృతి సంస్థ ఆధ్వర్యంలో

# అవగాహన ప్రోగ్రామ్




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌతుప్పల్ మండలం మల్కాపురం ఎం పిపిఎస్ లో ఆశ్రయ్ ఆకృతి సంస్థ కమ్యూనిటీ ఔట్రీచ్ ప్రోగ్రామ్ నిర్వహించిన ఈఎన్టి/ హియరింగ్ / ఇతర వైకల్య స్క్రీనింగ్ మరియు అవగాహన ప్రోగ్రామ్ క్వాల్కమ్ సహకారంతో క్యాంపులు నిర్వహించి మైనపుతో గుర్తించబడిన లబ్ధిదారులకు ఉచిత మందులను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అక్బర్ పాషా హెడ్ మాస్టర్, స్వప్న ఏడబ్ల్యూసి టీచెర్ డాక్టర్ ఈ .పద్మజ ఈఎన్టి స్పెషలిస్ట్, భార్గవ్ రావ్ ఆడియోలాజిట్,మహేశ్ మల్టీ డిసిప్లినరీ రెహాబ్ స్పెషలిస్ట్ నరేంద్ర సిఒపి మరియు ఆశ్రయ్ ఆకృతి బృందం ఈ శిబిరంలో పాల్గొన్నారు.




## అటల్ టింకరింగ్ ల్యాబ్ లను సమర్థవంతంగా నిర్వహించాలి.

### రాష్ట్ర అకాడమీ మానిటరింగ్ అధికారి వెంకటస్వామి

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జులై 15:మెదక్ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 25 పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ లను సమర్థవంతంగా వినియోగించుకొనుటకు పిఎంశ్రీ జడ్పిహెచ్ఎస్ శివంపేట నందు ఏర్పాటుచేసిన రెండు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అకాడమిక్ మానిటరింగ్ అధికారి వెంకట స్వామి గారు మాట్లాడుతూ పిఎం శ్రీ ఉన్నత పాఠశాలలో 10 లక్షల విలువైన రోబోటిక్స్ మరియు సాంకేతిక పరికరాలను అందజేయడమైనదని వాటిని సమర్థవంతంగా వినియోగించి విద్యార్థులను శాస్త్ర సాంకేతిక రంగాల వైపు ఆకర్షితులను చేయాలన్నారు.అటల్ టింకరింగ్ ల్యాబ్ ల ద్వారా నిర్వహించే కార్యక్రమాలను తల్లిదండ్రులకు వివరించాలన్నారు.ఆయనతోపాటు జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మండల విద్యాధికారి బుచ్చ నాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం మరియు రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.


## చౌటుప్పల్ ఆర్డీఓ కు మెమోరండం అందించిన డివైఎఫ్ఐ



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్గురుకులాలు, కస్తూర్బా గాంధీ, సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మెరుగైన భోజనం, మెరుగైన సౌకర్యాలు కల్పించి విద్యార్థుల సంఖ్యా కనుగుణంగా సిబ్బందిని కేటాయించాలని తూప్రాన్ పేట గురుకులంలో మృతి చెందిన బాలిక కుటుంబానికి 25 లక్షల గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరడం జరిగింది.డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి కి మెమోరడం అందించడం జరిగింది.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థ కార్యక్రమం.

### ఉత్తమ సొసైటీగా శివంపేట ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘం.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జులై 15 : హైదరాబాదులోని రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర రైతు ఉత్పత్తిదారుల సంస్థ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఉత్తమ సొసైటీగా ఎంపిక చేయబడిన శివంపేట ప్రాథమిక సహకార సంఘానికి 3,16,000 వేల రూపాయలు చెక్కును తెలంగాణ రాష్ట్ర టెస్ట్ క్యాప్ చైర్మన్ రవీందర్ రావు చేతుల మీదుగా శివంపేట మండల ఫ్యాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి కి అందజేయడం జరిగింది. చింతల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి తన వంతు సహాయ సహకారాలను రైతులకు తెలియజేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కోపరేటివ్ యూనియన్ అధ్యక్షులు మోహన్ రెడ్డి , హత్నూర ఫ్యాక్స్ చైర్మన్ దుర్గా రెడ్డి, సోమక్కపేట్ ఫ్యాక్స్ చైర్మన్ ధర్మారెడ్డి, తూప్రాన్ ఫ్యాక్స్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, పాల్గొనడం జరిగింది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జులై 15: మెదక్ జిల్లా. మనోహరాబాద్ మండలం, పర్కిబండ మరియు తుపాకులపల్లి గ్రామాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సాకారంతో మంజూరైనా చెక్కులను లబ్ధిదారులైనటువంటి కుమ్మరి చరణ్ తండ్రి యాదగిరి 23,500 వేల రూపాయల చెక్కును,గాంతీ ఎల్లం తండ్రి శంకరయ్య కు 60,000 వేల రూపాయల విలువ గల కుటుంబాలకు పరికి బండ గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు మంచ శ్రీరామ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో నాయకులు బొల్లాబోయిన నర్సింలు, గాంతి ఆంజనేయులు, డప్పు లక్ష్మణ్, మంచి రమేష్, మంచి కుమార్, కాషా.రాములు,రమేష్,మహేష్,శ్రీరాములు,అశోక్, క్రిష్ణ ,బాలయ్య యెర్కాలి ఎల్లయ్య, బుచ్చయ్య,సత్తయ్య రమేష్, గండి నాగరాజు, సత్యనారాయణ, యేషాం యాదగిరి,శ్రీశైలం, మహేష్,రమేష్,బండమీది ప్రవీణ్ ,వెంకటేష్,శ్రీకాంత్ నరేష్,నవీన్,వినోద్ సిద్ధిరాములు,స్వామి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాబాయి దేశ్ ముక్ గారి 116 వ జయంతి



గండీడ్ జులై 15 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధురాలు దుర్గాబాయి దేశ్ ముక్ గారి జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి మాట్లాడుతూ దుర్గాబాయి దేశ్ముఖ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రిలో 1909 జులై 15 రామారావు కృష్ణవేణమ్మ దంపతులకు జన్మించింది 8 ఏళ్ల వయసులో ఆమెకు తనకు మేన మామ సుబ్బారావుతో వివాహమయ్యింది తర్వాత ఆమె ఆ వివాహాన్ని వ్యతిరేకించింది ఆమె నిర్ణయాన్ని తండ్రి మరియు సోదరుడు అంగీకరించారు చిన్ననాటి నుంచే స్వాతంత్ర పోరాటంలో పాల్పంచుకుంది ఉప్పు సత్య గ్రహం లో పాల్గొని అరెస్టు కాబడింది ఈమే అనేక మహిళ సంస్థలు సాంఘిక సంక్షేమ సంస్థలు ప్రారంభించి స్త్రీల అభ్యున్నతికి కృషి చేసింది. ఈమె ఆధ్వర్యంలో 1937లో చెన్నైలో ఆంధ్ర మహిళా సభను స్థాపించబడింది ఈమె సేవలు గుర్తించి ఆంధ్ర విద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. అని అన్ని విషయాలు చెప్పడం జరిగింది.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణ దేవి ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, కె.సికిందర్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఆదేశాల మేరకు పని చేస్తాం ..



ప్రజా గొంతుక//హత్నూర జులై15//హత్నూర మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ ఆదేశాల మేరకు పని చేస్తాం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బొరపట్ల గ్రామ మాజీ ఉపసర్పంచ్ కా సా ల విఠల్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల పేరిట ప్రజలను మోసం చేసిందని ,రైతులకు రుణ మాఫీ చేయకుండా మోసం చేసిందన్నారు.ఇప్పుడు ప్రజా పాలనలో భాగంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేసిందన్నారు. రైతులకు,రుణ మాఫీ ,రైతు భరోసా కూడా పూర్తి స్థాయిలో అమలు చేశాం కాబట్టి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు పని చేసి పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.




## గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ భవనంలో చైర్మన్ పాలకూర్ల మురళి చేతుల మీదుగా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన బండ్ల కృష్ణ తన స్వగృహంలో అమ్మ అనే పేరుతో గ్రంథాలయాన్ని స్థాపించారు ఈ విషయం తెలుసుకున్న చైర్మన్ పాలకూర్ల మురళి వెంటనే స్పందించి తన వంతు సహాయంగా 100 పుస్తకాలను బండ్ల కృష్ణ కు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు చరవానికి దూరంగా ఉండాలని పుస్తకలను చదవడం అలవాటు చేసుకోవాలని కోరారు. తన ఇంట్లో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసిన బండ్ల కృష్ణకు మురళి ప్రత్యక్షంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ , సిలువేరు శ్రీనివాస్ , చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ గోపగోని సుజాత ఆశయాలను సాధిస్తాం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల్ మాజీ వార్డు సభ్యురాలు సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు గోపగోని సుజాత మూడవ వర్ధంతి చౌటుప్పల్ సిపిఎం పార్టీ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కమ్యూనిస్టులను విమర్శించడం చాలా సులభం కానీ ఈ కాలంలో కమ్యూనిస్టుగా పుట్టడం, కమ్యూనిస్టుగా మరణించడం, అంటే మహాత్ములతో సమానమని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి గోశిక కరుణాకర్ మాట్లాడుతూ అన్నారు. గోపగోని సుజాత వార్డు సమస్యల మీద అనేక ఉద్యమాలు చేసి ప్రజా సమస్యలను పరిష్కరించిన గొప్ప మహిళ నాయకురాలని అన్నారు. ఆమె పోరాటాల ఫలితంగా రెండవసారి తన భర్త గోపగోని లక్ష్మణ్ ని మున్సిపల్ కౌన్సిలర్ గా గెలిచి సిపిఎం పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా ప్రజలకు అందుబాటులో ఉండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అమరజీవి గోపగోని సుజాత ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సభకు శాఖ కార్యదర్శి ఎం డి ఖాయం అధ్యక్షత వహించగా. నాయకులు. చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, బండారు నరసింహ, ఉష్కాగుల శ్రీను, బత్తుల దాసు, ఉష్కాగుల రమేష్, మాజీ వార్డు మెంబర్. జట్టంగి కృష్ణ, బత్తుల విప్లవ్, చింతకింది పాండు, సప్పిడి శ్రీనివాసరెడ్డి, బత్తుల రమేష్, ఎండి కాసిం, మహేష్, గంట శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.



## దళితుల పై బిజిలిపూర్ లో జరిగిన దాడి పై డిడి విచారణ.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూలై 15 :మెదక్ జిల్లా. శివంపేట మండలం బిజిలిపూర్ లో దళితుల పై జరిగిన దాడి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఇడి,సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జి డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి విచారణ చేశారు.డిబిఎఫ్ అధ్వర్యంలో బాధితులు నవిన్ సోమవారం నాడు ప్రజా వాణిలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు పిర్యాదు చేయగా విచారణ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ అదేశాల మేరకు డిడి విజయలక్ష్మి విచారణ జరిపారు.ముందుగా కిరాణం షాపు యాజమాని ని దాడి వివరాలను తెలుసుకున్నారు.అనంతరం దళిత వాడకు వెళ్ళి బాధితులైన ఆశయ్య,శ్యామల,నవిన్,ప్రవీణ్,ప్రభుల నుండి దాడి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం డిడి విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ నెల 30 న గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

## విద్యార్థులభోజనం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి..



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు...జిల్లాలోని అన్ని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న భోజనం విషయంలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, గుర్రంపోడు కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగదిని, డైనింగ్, పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను పరిశీలించారు. పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో గణితం పై ప్రశ్నలను అడిగి విద్యార్థులకు మ్యాథమెటిక్స్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు అందించే భోజనం పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని ఆదేశించారు. భోజనం, పారిశుధ్య లోపం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు కలిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భోజనం,పారిశుధ్యం ఈ రెండు అంశాలపై పూర్తి శ్రద్ధ నిబద్ధతతో పనిచేయాలని, వంట గదులు, డైనింగ్ తో పాటు, పాఠశాల ఆవరణ మొత్తం శుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ భవిత కేంద్రాన్ని సందర్శించి ఇటీవల ప్రభుత్వం భవిత కేంద్రాలకు సరఫరా చేసిన ఆట వస్తువులు, ఇతర సామాగ్రిని పరిశీలించి సంబంధిత స్టాక్ రిజిస్టర్ లో కేంద్రం ఇన్చార్జిగా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గుర్రంపోడు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి పై వచ్చిన దరఖాస్తుల వివరాలను పరిశీలించారు.భూ భారతి దరఖాస్తులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని చెప్పారు. దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, గుర్రంపోడు మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి, డీఈఓ బిక్షపతి, గుర్రంపోడు తహసిల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ నోముల యాదగిరి, డిఈ పరమేష్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ప్రత్యేక అధికారి విజయశ్రీ, ఇతర అధికారులు ఉన్నారు.

## ప్రజా పాలనలో పేదలకు కొత్త రేషన్ కార్డులు.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూలై 15: మెదక్ జిల్లా. మనోహరాబాద్ మండలం, పోతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట మహేందర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ 10 ఏళ్ల తర్వాత కొత్త రేషన్ కార్డులు జారీ, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం, గర్వించదగ్గ విషయం. రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ, 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు,11.3 లక్షల మందికి చేరనున్న ప్రయోజనం, మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 94 లక్షలు,3.14 కోట్ల లబ్ధిదారులకు ప్రయోజనం, ఇప్పటికే 13 వేల కోట్లతో 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ, నిరంతరం కొనసాగనున్న రేషన్ కార్డుల ప్రక్రియ, పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పుట్ట మహేందర్ అన్నారు.

## వేణుగౌడ్ ఇంట్లో మంత్రి శ్రీహరి ముదిరాజ్‌కు ఘన స్వాగతం



శంషాబాద్, జూలై 15 ప్రజా గొంతుక ప్రతినిధి):పశుసంవర్ధక, క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ శంషాబాద్ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముద్దగౌని వేణుగౌడ్ నివాసాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా నేతల మధ్య ఆత్మీయ ముచ్చట జరిగింది. అనంతరం మంత్రి ఘనంగా సత్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ, "ప్రజల ఆకాంక్షల మేరకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పథకాల అమలులో ప్రగతిశీలంగా పనిచేస్తోంది. రైతులకు మద్దతు ధర, గృహలక్ష్మి, ఉచిత విద్యుత్, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనతో ప్రభుత్వ కార్యక్రమాలు ముందడుగు వేస్తున్నాయి. పశుసంవర్ధక రంగ బలోపేతానికి ప్రత్యేక చర్యలు చేపట్టాం" అని వివరించారు.కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముద్దగౌని వేణుగౌడ్ మాట్లాడుతూ, "ప్రజల నాడిని అర్థం చేసుకుని ప్రభుత్వ పథకాలను నేరుగా ఇంటి ముంగిటకు తీసుకెళ్లే విధంగా సీఎం దిశానిర్దేశం చేస్తున్నారు. మంత్రి పర్యటనతో మా ప్రాంత అభివృద్ధికి మెరుగైన అవకాశం అందుతుంది" అని అన్నారు.యువ నాయకుడు బొబ్బిలి చంద్రశేఖర్ ముదిరాజ్ మంత్రి శ్రీహరిని శాలువాతో సత్కరించారు. "గ్రామీణాభివృద్ధి, యువత ప్రగతికి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు సానుకూలంగా ఉన్నాయి. శ్రీహరి వంటి నిబద్ధత గల నాయకులతో పని చేయడం గౌరవంగా భావిస్తున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ కార్యకర్తలు, యువత నాయకులు పాల్గొన్నారు.మంత్రికి పెద్దఎత్తున స్వాగతం పలికారు.

## ప్రజా సమస్యలపై,అభివృద్ధిపై ముందుంటా కార్పొరేటర్,







ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జులై 15, రామచంద్రపురం డివిజన్లో అభివృద్ధి లో దూసుకువెళ్తున్న కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఈరోజు ఓల్డ్ రామచంద్రపురం పాషా కాలనీ లో ప్రతి వారం ఒకరోజు ఉదయం 06:00 గంటలకు మార్నింగ్ వాక్ విత్ అఫీషియల్స్ అనే బస్తీ దర్శన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఎఎంఓహెచ్ విజయ్ మోహన్,ఎస్ఎస్ పవన్,రాంకీ ఇంచార్జ్ విజయభాస్కర్ రెడ్డి,జిహెచ్ఎంసి శానిటేషన్,రాంకీ విభాగ అధికారులు,సిబ్బంది తో కలిసి బస్తీలో పర్యటించి బస్తీ లో ఉన్న ప్రధాన సమస్యలు అనగా వర్షాకాలంలో ఓపెన్ డ్రైన్ నిండిపోయి ఇళ్లలకి నీరు చేరి చాలా ఇబ్బంది పాలవుతున్నాము అని పర్యటనలో తెలిపిన స్థానికులు,అలాగే కాలనీ ఎంట్రన్స్ లో రోజురోజుకు చెత్త చెదారం పేరుకుపోయి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి అని,అలాగే రెండు మూడు పోల్స్ పడిపోయే స్థితిలో ఉన్నాయి అని,అలాగే స్ట్రీట్ లైట్స్ కూడా కావాలి అని,దోమల బెడద నుంచి ఉపశమనం పొందేందుకు స్ప్రేయింగ్ చెయ్యాలి అని బస్తీ వాసులు తెలుపడంతో తెలిపిన పనులు దశలవారీగా త్వరలోనే పరిష్కరిస్తా అని హామీ ఇచ్చిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ తెలిపారు.వారితో చాంద్,రఫీక్,నవీన్ గౌడ్,చిగురు శ్రీను,రాములు యాదవ్,కిరణ్ గౌడ్,అప్పల భాస్కర్,రవి గౌడ్,అప్పల సత్తి,సంతోష్ గౌడ్,మహిపాల్ గౌడ్,కురుమ శ్రీను,కుమ్మరి మనయ్య,హర్ష,సంతోష తదితరులు.

## కేపీపై దాడి... సహించేది లేదు!



పత్రికా స్వేచ్ఛను అణచే ప్రయత్నం... ప్రభుత్వం తక్షణం స్పందించాలి షాద్‌నగర్, జూలై 15 (ప్రజా గొంతుక ప్రతినిధి):పత్రికా రంగంలో నిర్భయంగా నిజాలను వెలుగులోకి తెచ్చే సీనియర్ జర్నలిస్టు కేపీ వాహనంపై గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడిన ఘటనపై షాద్‌నగర్‌లో జర్నలిస్టులు తీవ్ర నిరసన తెలిపారు. ఇది ఒక సామాజిక తీరును బద్దలుకొట్టే చర్యగా పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో షాద్‌నగర్ ప్రాంతంలోని లటుపల్లి మోహన్ రెడ్డి, టంగుటూరి సంజయ్ కుమార్, కస్తూరి రంగనాథ్, మారం చంద్రశేఖర్, సాయినాథ్ రెడ్డి, రాకేష్, భైరమోని మహేష్, అరుణ్ కుమార్, దర్శనం శంకర్, సురేందర్, ప్రవీణ్ యాదవ్ తదితర జర్నలిస్టులు కేపీని కలిసి పరామర్శించారు.వారు మాట్లాడుతూ "జర్నలిజం అంటే ప్రజల కంటిచూపు. అలాంటి నేతృత్వ ధీరుడైన కేపీపై దాడి జరగడం నాకొద్దు, నీకొద్దు అన్నట్టుగా ప్రతి పాత్రికేయుడిపై పగ చూపినట్టే. ఇదే స్థితి కొనసాగితే పత్రికా రంగం సంక్షోభంలో కూరుకుపోతుంది" అని ఆందోళన వ్యక్తం చేశారు."ఇలాంటిదాడులు పునరావృతం కాకుండా చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. కేపీకి మేమంతా అండగా నిలుస్తాం. చిల్లర వేషాలతో పాత్రికేయులను బెదిరించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం" అని హితవు పలికారు.రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ తక్షణమే స్పందించి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మండల కురుమ సంఘము నూతన కమిటీ ఎన్నిక



ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . మండల అధ్యక్షులు గా అచ్చన పాండు కురుమ ఆకుల మైలారం ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కురుమ సంఘము నూతన కమిటీ ఎన్నిక.కందుకూరు మండల కేంద్రంలో కురుమ సంఘము సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులు గా అచ్చన పాండు కురుమ ఆకుల మైలారం, ప్రధాన కార్యదర్శిగా సిద్ధాల శ్రీనివాస్ కురుమ ముచర్ల గార్లని సంఘము సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అచ్చన పాండు మాట్లాడుతూ కురుమ కులస్థుల అభివృద్ధి కోసం ప్రయత్నిస్తామన్నారు, కురుమలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని నీతి నిజాయితీకి మరు పేరు ఉన్న కురుమలని అదే నిబద్ధత తో అన్ని రంగాలలో కురుమలు ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల గౌరవ అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య కురుమ, బండ ఆంజనేయులు కురుమ, ఎగ్గిడి చిన్న ఐలయ్య కురుమ, బక్క మల్లేష్ కురుమ, గౌర ప్రభాకర్ కురుమ, బండ నర్సింహా కురుమ, సరికొండ జగన్ కురుమ, ఎగ్గిడి కృష్ణ కురుమ, ఏకుల మహేందర్ కురుమ,మోటే జంగయ్య కురుమ,ఎమ్మిడి జంగయ్య కురుమ, దొడ్డి కృష్ణ కురుమ,ఏకుల మల్లేష్ కురుమ, దేవయ్య కురుమ, మోటే రమేష్ కురుమ,శేఖర్ కురుమ,నర్సింహా కురుమ, కుమార్ కురుమ,శ్రీరామ్ కురుమ, జగదీష్ కురుమ, సత్యం కురుమ, కృష్ణ కురుమ,మండలం లోని అన్ని గ్రామాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగుల స్వయం ఉపాధి కొరకు దరఖాస్తులకు ఆహ్వానం...

– సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్ రావు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం అర్హులైన దివ్యాంగుల స్వయం ఉపాధి మరియు పునరావాసం కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా ఉపాధి మరియు పునరావాస పథకం ప్రవేశపెట్టబడింది. ఈ పథకంలో భాగంగా దివ్యాంగులకు జీవనోపాధి కల్పించాలనే ఉద్దేశంతో వ్యవసాయ మరియు అనుబంధ పరిశ్రమలు, సేవా వ్యాపారములను స్థాపించుకుని తద్వారా స్థిరమైన ఆదాయాన్ని పొంది. సాధారణ జీవనాన్ని గడపాలన్న ఉద్దేశంతో ఈ పదకాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. ఈ పథకం కొరకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంచాలకుల వారి ఆదేశానుసారం (21) యూనిట్ల వాటి విలువ రూపాయలు 13,00,000/- పెద్దపల్లి జిల్లాకు కేటాయించడం జరిగింది. ఇందులో రూ%శ్రీశ్రీ% 50,000/- 14 మండలాలకి 14 యూనిట్ మరియు 04 మునిసిపాలిటీలు 04 యూనిట్లు మొత్తం 21 యూనిట్లు కేటాయించడం జరిగింది. ఈ మొత్తం కేటాయించబడా (21) యునిట్లలో మహిళలకు కేటాయించిన మండలాలు ఎలిగెడ్, పెద్దపల్లి, కాల్వ శ్రీరాంపూర్, పాలకుర్తి, రామగిరి, మంథని మరియు రామగుండము మునిసిపాలిటి మిగిలిన మండలాలు మరియు మున్సిపాలిటీలు జనరల్ క్యాటగిరికి కేటాయించడం జరిగింది. కావున తేదీ: 14 జులై 2025 నుండి 31 జులై 2025 వరకు దరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా స్వీకరించడం జరుగుతుంది. పూర్తి వివరాలకు %ఃఃష్.ంశీఎఎం. జస్త్రస్త్ర. స్త్రశీజ.అఅ% వెబ్ సైట్ లో అన్ లైన్ ద్వారా దరఖాస్తు స్వీకరించడం జరుగుతుంది. కావున అర్హత కలిగిన దివ్యంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగాలని తెలియజేయనైనది. ఇతర వివరాలకు చరవాని నెం. 9440852495 లేదా సంబంధిత జిల్లా సంక్షేమ శాఖ అధికారి, మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, పెద్దపల్లి కార్యలయములో సంప్రదించగలరు. మహిళ, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 16 జులై 2025



## చర్లగూడెం ముప్పు గ్రామ ప్రజలు ఆందోళన.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలంలోని చర్లగూడెం, శివన్నగూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద ముప్పు గ్రామమైన చెర్లగూడెం గ్రామస్తులు ప్రాజెక్టు పనులు నడవనివ్వకుండా ఆందోళన చేపట్టడం జరిగింది. ఆర్ అండ్ ఆర్, ప్యాకేజీ ,ఇండ్ల స్థలాలు ఇచ్చేవరకు ప్రాజెక్టు పనులు జరగనివ్వబోమని తేల్చి చెప్పారు. సంఘటన స్థలానికి చండూరు ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్, ఎస్ఐ కృష్ణారెడ్డి ఆందోళన చేస్తున్న ప్రాంతాన్ని సందర్శించి నిర్వాసితులతో మాట్లాడారు.

## పారిశుధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత కల్పించాలి..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

2 నెలల్లో వృద్ధాశ్రమం, షాపింగ్ కాంప్లెక్స్ పనులను పూర్తి చేయాలి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సుల్తానాబాద్ పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ పట్టణంలో పర్యటించి నిర్మాణంలో ఉన్న వృద్ధాశ్రమం, మెంటలీ డిజేబుల్ హోమ్, చిల్డ్రన్ హోమ్, షాపింగ్ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. అనంతరం సుల్తానాబాద్ పురపాలక కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సుల్తానాబాద్ లోని వృద్ధాశ్రమం, మెంటలీ డిజేబుల్ హోమ్, చిల్డ్రన్ హోమ్ పెండింగ్ పనులు వేగంగా పూర్తి చేసి 2 నెలల్లో ఈ భవనాలను ప్రారంభించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ భవనాలలో వృద్ధులకు పిల్లలకు అనుకూలంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ పనులను సైతం 2 నెలల వ్యవధిలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి శాఖ అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ పట్టణంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రాధాన్యత కల్పించాలని, రోడ్ల పై చెత్త, ప్లాస్టిక్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులు నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వన మహోత్సవం హ కార్యక్రమం కింద సుల్తానాబాద్ మున్సిపాలిటీకు కేటాయించిన లక్ష్యం మేరకు గుంతల తవ్వకం పనులు పూర్తి చేసి నాటికి మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ఈఈ ఆర్ %డ%బీ భావ్ సింగ్, ఈఈ పంచాయతీరాజ్ గిరిష్ బాబు,మున్సిపల్ కమిషనర్ రమేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జూలై 16న పెద్దపల్లి జిల్లాలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

– ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జూలై 16న పెద్దపల్లి జిల్లాలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముర్మురు హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి ఇంటెక్ వాల్, పంప్ హౌస్ లో గల మిషన్ భగీరథకు సంబంధించిన 1072 హెచ్.పి పంపుల నిర్వహణ, బటర్ ఫ్లై వాల్వ్ యొక్క మరమ్మత్తు నిమిత్తం జూలై 16 ఉదయం 8 గంటల నుంచి జూలై 17 ఉదయం 8 గంటల వరకు పెద్దపల్లి ,మంథని, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని గ్రామీణ ఆవాస ప్రాంతాలకు , రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలకు నేటి సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని,అందరూ సహకరించాలని మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నిబంధనల ప్రకారం విధులు పకడ్బందీగా నిర్వహించాలి..

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష– కోర్టు కేసుల్లో స్పష్టమైన కౌంటర్ సకాలంలో దాఖలు చేయాలి – ఏఐ టూల్స్ వినియోగం ద్వారా మరింత మెరుగ్గా విధుల నిర్వహణ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లాలో అధికారులు నిబంధనల ప్రకారం విధులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హై కోర్టు కేసులు, ఆర్.టి.ఐ. దరఖాస్తులు, ప్రజావాణి, ప్రజా దర్బార్ దరఖాస్తుల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ్ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కోర్టు కేసులను సరిగ్గా ఫాలో కాకపోవడం వల్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు వస్తున్నాయని, ప్రతి శాఖ తమ పరిధిలో కోర్టు కేసులను ఎప్పటికప్పుడు ట్రాక్ చేయాలని, సరైన కౌంటర్ సకాలంలో ఫైల్ చేయాలని, మన దగ్గరి నుంచి కేసు సంబంధించిన డాక్యుమెంట్స్ ఫైల్ చేయాలని అన్నారు. సమాచార హక్కు చట్టం కింద వచ్చే దరఖాస్తులకు నిబంధనల ప్రకారం సమాధానం సకాలంలో పంపాలని, ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్ ఉండవద్దని అన్నారు. దిశ సమావేశం సంబంధించిన మీటింగ్ పై తీసుకున్న చర్యలు రిపోర్ట్ రేపటి వరకు డి.ఆర్.డి.ఓ కార్యాలయానికి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రోటోకాల్ సంబంధించి చెక్ లిస్ట్ ప్రతి శాఖ పంపాలని అన్నారు. ప్రతి నెలా జిల్లా అధికారులు తమ టూర్ డైరీ వివరాలు, ఓవరాల్ యాక్టివిటీ కలెక్టరేట్ హెచ్ విభాగానికి సమర్పించాలని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో శాఖపరమైన లక్ష్యాలు, వాటి సాధనకు తయారు చేసుకున్న ప్రణాళికలు రిపోర్ట్ అందించాలని అన్నారు. ఔట్ సోర్సింగ్ , కాంట్రాక్ట్ పద్ధతులలో సిబ్బంది నియామకం సంబంధించి ప్రతి అంశాన్ని కలెక్టరేట్ దృష్టికి తప్పనిసరిగా తీసుకొని రావాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సజావుగా నియామకం జరిగేలా చూడాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎక్కడా కూడా అవినీతి ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఏఐ టూల్స్ వాడుతూ మన కార్యాలయ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. చాట్ జి.పి.టి, నోట్ బుక్ ఎల్ ఎం వంటి టూల్స్ ఉపయోగం ద్వారా తక్కువ సమయంలో మరింత మెరుగ్గా పని చేయవచ్చని, దీని పై జిల్లా అధికారులు అవగాహన పెంచుకొని సిబ్బందికి నేర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళా శక్తి సంబురాలను విజయవంతం చేయాలి...


– జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం బుధవారం పెద్దపల్లి జిల్లా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగే మహిళా శక్తి సంబరాలు సభను విజయవంతం చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం 10 గంటలకు పెద్దపల్లి లోని స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అధ్యక్షతన మహిళా శక్తి సంబరాలు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమానికి గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, దుదిళ్ల శ్రీధర్ బాబు సీతక్క హాజరు కానున్నారని తెలిపారు.మహిళా సాధికారత కోసం బ్యాంకు లింకేజీ చెక్కులు వడ్డీ రాయితీ చెక్కులు, లోన్ బీమా, ప్రమాద బీమా చెక్కులను మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో పంపిణీ చేయనున్నారని, పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని మహిళా సంఘ సభ్యులు అందరూ సకాలంలో హాజరై సభను విజయవంతం చేయాలని గ్రామీణ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


## బీసీ కుల సంఘాల జెఎసి ధర్నా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరు జులై 15,



ఈరోజు ఇందిరా పార్క్ హైదరాబాద్ బీసీ రాజకీయ హక్కుల సాధన కోసం బహుజన గళం వచ్చే స్థానిక సంస్థల్లో 42% పర్సెంట్ రిజర్వేషన్ చట్టబద్ధత కోసంబీ.సీ లకు రాజ్యాంగబద్ధమైన ప్రాతినిధ్యం కల్పించాలన్న సంకల్పంతో,బీ సీ కుల సంఘాల జెఎసి ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంలోహైదరాబాద్ ఇందిరా పార్క్ లో నిర్వహించిన బీసీ మహాధర్నా గంభీరంగా జరిగింది.ప్రతి సభలో బి.సి. రిజర్వేషన్లు ప్రతి బల్లపై పార్లమెంట్ లో బి.సి. చర్చబీసీ కుల సంఘాల జెఎసినాయకత్వం ఏక్తా శక్తి భరోసా స్థానిక సంస్థలలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్ ఈ ధర్నాలో కేంద్ర బిందువైంది. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, మండల పరిషత్తులు, కార్పొరేషన్లు వంటి ప్రతి స్థానిక సంస్థలో బీసీలకు సరైన స్థాయిలో రాజకీయ హక్కు కల్పించాలి. బీ.సీ వర్గాలు ఓటు వేయడానికే పరిమితమవకూడదు పాలనలో భాగస్వామ్యం కలిగి ఉండాలి అనే స్పష్టమైన సందేశం వెలువడింది. రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు బీ.సీ ల జనాభాకు అనుగుణంగా, కనీసం 42% రిజర్వేషన్లు రాజకీయ, పాలనా వ్యవస్థలో కల్పించాలని డిమాండ్ చేశారు. ఇది ఓ సామాజిక ఉద్యమం కాదు ఇది రాజకీయ సమానత్వం కోసం సాగుతున్న న్యాయ పోరాటం. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మెట్టు కుమార్ యాదవ్ పటాన్చెరు కార్పొరేటర్ ఐలాపూర్ మాణిక్ యాదవ్, బీఆర్ఎస్ నాయకుడు, అమీన్పూర్ మున్సిపాలిటీ శ్రీనివాస్ యాదవ్, %వఇ% మార్కెట్ కమిటీ చైర్మన్ రాజ్ కుమార్ యాదవ్, రాజేష్, నాయకోటి రాజు , మహేష్ , శ్రీకాంత్ , ప్రవీణ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు,





## ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ తరహాలోని కంటి శస్త్ర చికిత్సలు..

– డా. శ్రీధర్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, సూపరింటెండెంట్ ప్రజా గుంతక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి పట్టణంలో 15లక్షల వ్యయంతో జిల్లా కలెక్టర్ ఆర్థిక సహాయం తో ఏర్పాటు చేసిన కంటి శస్త్ర విభాగం సమర్థవంతంగా పని చేస్తుందనీ, సుమారుగా నెలకు 100 %-% 150 కంటి ఆపరేషన్స్ జరుగుచున్నవి. ఇప్పటి వరకు దాదాపు 1200మందికి డా. సబిహ మరియు డా. సింధూర లు విజయవంతంగా ఆపరేషన్స్ నిర్వహించారాని తెలిపారు. ఈ ఆపరేషన్ లో మనం కార్పొరేట్ ఆసుపత్రి లో వాడే నాణ్యమైన ఇంపోర్టెడ్ లెన్స్ లను ఉపయోగిస్తున్నామని,జిల్లా కలెక్టర్ సహకారంతో ఇప్పటి నుంచి ఆపరేషన్ అయిన ప్రతి పేషెంట్ కి ఉచితంగ కరెక్షన్ గ్లాస్సెస్ (కళ్ళద్దాలు) ఇవ్వబడినని,ఇట్టి సౌకర్యాన్ని ప్రజలు పెద్ద ఎత్తులో ఉపయోగించుకోవాలని డా. శ్రీధర్, సూపరింటెండెంట్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, పెద్దపల్లి ఒక ప్రకటన లో తెలిపారు.



## వరుణ దేవా కరుణించవా...? వర్షాల కోసం మహిళల బతుకమ్మ ఆటలు

మద్దూరు మండలం:ప్రజాగొంతుక ప్రతినిది:(ఏలూరి,బాలకృష్ణ) జులై:15:వర్షాలు కురవాలని వేడుకుంటూ సిద్దిపేట జిల్లా, మద్దూరు గ్రామ మహిళలు బతుకమ్మ ఆట ఆడి, వర్షం కోసం దేవుళ్ళని ప్రార్థిస్తున్నారు, విత్తనాలు పెట్టి రోజులు గడిచిపోయిన వర్షాలు లేకపోవడంతో వేసిన విత్తనాలు మొలకెత్తడం లేదని, ఆవేదన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా కొందరు ఆ గ్రామ రైతులు మాట్లాడుతూ అప్పులు చేసి పంటలు వేశామని, వర్షాలు రాకపోతే నష్టపోతామని, పంటలు ఎండిపోతే ఆత్మహత్యలే శరణ్యమని వాపోయారు. వర్షం పడి పంటలు బాగా పండాలని తమ కష్టాలు తీరాలని దేవుళ్ళని వేడుకున్నారు. మంగళవారం రోజున ఆ గ్రామ మహిళలు వర్షం కోసం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి, నీటితో నిండిన బిందెలను గ్రామ కూడలి మధ్యలో ఉంచి పాటలు పాడుతూ బతుకమ్మ ఆట ఆడారు. ఈ కార్యక్రమంలో బొడిగం పూజ, ఉల్లెంగల లక్ష్మి, బూరుగు రాదా, నారదాసు కనకలక్ష్మి, కళ్యాణి, బంటు లక్ష్మి, బూరుగు పుష్ప, మంజుల, మండేపల్లి కలవ్వ, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ఫ్రెండ్స్ సీడ్స్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ: తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో అన్నదాత దిగాలు చెందుతున్న నేపథ్యంలో వర్షాలు కురిసి రైతుల పంటలు మంచి దిగుబడి ఇవ్వాలని ఫ్రెండ్స్ సీడ్స్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ జనగామ ఆధ్వర్యంలో యశ్వంతపూర్ ఎల్లమ్మ గుడి వద్ద ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే జలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కావటి రమేష్,కత్తుల మురహరి,మల్లేష్,సత్తి రెడ్డి,నర్సింగ రమేష్,గాజులపాటి వీరోజీ,మోహన్,బొజ్జం లక్ష్మణ్, నర్సింగ కిరణ్,సుమన్ తదితరులు పాల్గొని వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల పంటలకు అత్యదిక దిగుభడులు రావాలని ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు.

# స్థానిక ఎన్నికల్లో బహుజనుల సత్తా చూపించాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని మొగల్ల పల్లి గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల నాయకత్వం పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ గ్రామంలో ఉన్న పలు రకాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి ఆ గ్రామ ప్రజలు తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా చరణ్ మాట్లాడుతూ మొగలపల్లి లోని గ్రామ ప్రజలు గ్రామంలో నెలకొన్న సమస్యలతో సతమతమవుతున్నారని తక్షణమే ప్రభుత్వం అధికారులు స్పందించి ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త రోడ్డు వేస్తామని ప్రగల్బాలు పలికి మంచిగా ఉన్న రోడ్డుని తవ్వి నాశనం చేశారని విమర్శించారు ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకత్వం వారి ప్రభుత్వం ఏర్పాటు అయితే ఈ రోడ్డుని త్వరితగతిన నిర్మిస్తామని అన్నారని ఇప్పుడు ప్రభుత్వం కాంగ్రెస్ అయినప్పటికీ ఎమ్మెల్యే కాంగ్రెస్ కి సంబంధించిన వారే అయినప్పటికీ ఇసుమంత కూడా ఈ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గమని అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకత్వ చేతగాని తనమనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు గత బిఆర్ఎస్ గవర్నమెంట్ లో ఉన్న రోడ్లను నాశనం చేసే పని చేసిందని కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచిపోయిందని విమర్శించారు. దండుపేట నుంచి శ్రీ కత్తిగూడెం వరకు రోడ్డు నిర్మించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని నిరంతరం వాహనాల ప్రయాణాలకు అసౌకర్యంగా ఉందని తెలిపారు. వర్షాకాలం మరింత సమస్య ఆత్మకంగా మారుతుందని అన్నారు చర్ల మండల ప్రాంతానికి కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని దాని కారణంగా అందుకోసం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో గెలవడం కోసం కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు చెబుతున్న కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మొద్దని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్య బద్ధంగా పరిపాలన కొనసాగడానికి బహుజన్ సమాజ్ పార్టీకి అధికారం ఇవ్వాలని తద్వారా సమస్యల పరిష్కారానికి ప్రయత్నించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల ప్రధాన కార్యదర్శి కొప్పుల రాంబాబు చర్ల మండల కార్యదర్శి సామల ప్రవీణ్ చర్ల మండలం కోశాధికారి చెన్నం మోహన్ చర్ల మండల ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్ చర్ల మండలం బివిఎఫ్ కన్వీనర్ ములకాల సందీప్ లింగాపురం సెక్టార్ ప్రధాన కార్యదర్శి పంబి కుమారి ఉప్పరగూడెం సెక్టార్ ప్రధాన కార్యదర్శి ఎస్ కే జహీరుద్దీన్ భాష లింగాపురం సెక్టార్ కార్యదర్శి ఈశ్వరి,విజయలక్ష్మి, గ్రామస్తులు సుశీల తదితరులు పాల్గొన్నారు.





## దేవరకొండ డివిజన్ ప్రభుత్వ హాస్టల్స్ వార్డన్లతో సమావేశం నిర్వహించిన ఆర్డీవో రమణారెడ్డి

ప్రజా గొంతుక జూలై 15 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ దేవరకొండ పట్టణ కేంద్రంలో రాజస్వ మండల అధికారి ఆర్డీవో రమణారెడ్డి దేవరకొండ డివిజన్ హాస్టల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ ల తో మంగళవారము ఆర్టీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మంచి పౌష్టికాహారము అందించాలని హాస్టల్స్ వార్డెన్లకు , ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ లకు సూచించారు. విద్యార్థులకు ఆహారంతో పాటు ప్రతిరోజు వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకోవాలని, ప్రతిరోజు మెనూ తప్పకుండా పాటించాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ హాస్టల్స్ మరియు రెసిడెన్షియల్ పాఠశాలలో వంటగదు ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి అధికారులకు సూచించారు.



## ఆషాడమాసంసందర్భంగావాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని...



పండ్లు కూరగాయలతో శాకంబరిదేవిగాఅలంకరణ. ఆర్యవైశ్య మహిళలు. ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. జోగులాంబగద్వాలజిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్,లోనిశ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందుఆషాడ మాసంసందర్భంగాసకాలంలోవర్షాలుపడిరైతన్నలకు పంటలు బాగా పండాలని,ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతోబాగుండాలనికోరుకుంటూ,ఆర్యవైశ్యసంఘంఅధ్యక్షులు రావూరి సురేష్ శెట్టి ఆధ్వర్యంలోపెద్దఎత్తున ఆర్యవైశ్యసోదరీమణులుమంగళవారంన,వివిధరకాలకూరగాయలు ఆకుకూరలు మరియు పండ్లతోశ్రీవాసవికన్యకా పరమేశ్వరి అమ్మవారిని శాకంబరిదేవిగాఅలంకరించిఆర్యవైశ్యమహిళలుపూజించడంజరిగిందిఅలాగే ఒడిబియ్యము మరియుగోరింటాకు,ఉత్సవాలుకూడా నిర్వ హించడం జరిగింది. అనంతరంపూజారి వినయ్,కౌసీల్,శర్మచేతులమీదుగామహామంగళహారతినిర్వహించి,అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములుఅందజేశారు. ఈ కార్యక్రమంలోఆర్యవైశ్యసోదరీమణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.





## మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి కాల్వ శ్రీరాంపూర్ (మేడిద రవీందర్ రెడ్డి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లు పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గంగారం గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కూస సతీష్, నేదురు రమేష్, ముస్కు శ్రీనివాస్, బాలే శివప్రసాద్, ముస్కు డిగ్రీ తిరుపతి, ఆవుల తిరుపతి ,కొనుకటి శ్రీకాంత్, చీర ఓదెలు ,రానవెన రవి, ముస్కు కొండల్ రెడ్డి, మేడి శంకర్, పాలకుర్తి పరశురాములు గౌడ్, ఈద పురుషోత్తమ రెడ్డి,ముష్కే రాజ్ కుమార్, గంగారం డ్రైవర్ అసోసియేషన్ నూనె అశోక్ లు వారి సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండేవిధంగా ఆ భగవంతుని ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



## కూస సతీష్ ఆధ్వర్యంలో సీట్ల పంపిణీ

ప్రజాగొంతుక ప్రతినిధి కాల్వ శ్రీరాంపూర్ (మేడిద రవీందర్ రెడ్డి) బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ బర్త్డే సందర్భంగా గంగారం బస్టాండ్ యూత్ కాంగ్రెస్ నాయకుడు కూస సతీష్ ఆధ్వర్యంలో ఆవరణలో మహిళా మణులకు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది.



## ఇంకుడు గుంతల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి శంకుస్థాపన చెట్లు నాటిన అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పరిశీలన చేసిన జెడ్పీ సీఈఓ శోభారాణిఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సందీప్ కుమార్ పంచాయత్ రాజ్ ఇంజనీర్ హరీష్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమాదేవి ఇందిరమ్మ కమిటీ సభ్యులు అత్తాపురం భూపాల్ రెడ్డి ఐకేపీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తెలుగుదేశం పార్టీ లో పునర్వ్యవస్థికరణ





జులై 15 ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ ప్రతినిధి ప్రసాద్:తెలంగాణ తెలుగుదేశం పార్టీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ధర్మసాగర్ మండల అధ్యక్షులు గా మేకల రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శిగా కొట్టే దామోదర్ ఏకగ్రీవంగా 2వ సారీ ఎన్నికయ్యారు ఆయన నాయకత్వంతో మండల స్థాయిలో టీడీపీకి కొత్త ఉత్సాహం చేకూరుతుందని పార్టీ నేతలు అభిప్రాయపడ్డారు ఈ సందర్భంగా మేకల రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఈ పదవికి నన్ను ఎంపిక చేసిన పార్టీ నాయకత్వానికి అలాగే నా ఎన్నికకు సహకరించిన స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట రజనీకాంత్ ముంజ వెంకట్రాజ్యం గౌడ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తాను అని తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పాల్గొని నూతన అధ్యక్ష కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు అలాగే జిల్లా స్థాయి మండల స్థాయి నాయకులు, యువజన విభాగం, మహిళా విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.....

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 16 జులై 2025

# ఆలయ నిర్వాహకులకు బోనాల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 15 (ప్రజాగొంతుక) : తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల సందర్భంగా తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ని 92 దేవాలయాలకు మంజూరైన రూ.30,61,000/ ముప్పై లక్షల అరవై ఒక వెయ్యి రూపాయలు మంజూరైన నిధులను చెక్కుల రూపేణ దేవాలయాల కమిటీ ప్రతినిధులకు ఈఓ సత్యనారాయణ, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా కన్నుల పండుగ వాతావరణం లో అంగరంగ వైభవంగా బోనాలు జరుపుకోవాలని, అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకుంటున్నాను అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యం తో నియోజకవర్గం లోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయేలా కృషి చేశానని, బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకునేల బోనాలు నిర్వహించుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాల ప్రజలు అంగరంగా వైభవంగ పండుగలు జరుపుకునేల కృషి చేస్తున్నారు అని , ఎమ్మెల్యే తెలిపారు. బోనాల సందర్భంగా ప్రతి గుడి వద్ద అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేసి కన్నుల పండుగ వాతావరణం లో బోనాలు జరిగేలా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ అన్ని రకాల వసతులు కలిపిస్తూ ప్రశాంత వాతావరణం కలిపించామని, బోనాలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగేలా చూడలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, దేవాలయాల కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మహాసభలను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు రాయగిరిలో ఈనెల 22,23 తేదీల్లో జరుగుతుందని తెలియజేస్తూ చౌటుప్పల మండల కేంద్రంలో వృత్తిదారుల భవనంలో కరపత్రం ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా డైరెక్టర్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు కొండే శ్రీశైలం మాట్లాడుతూ జిఎంపిఎస్ ఆవిర్భావం నుండి గొర్రెల మేకల పెంపకం దారుల హక్కుల కోసం పనిచేస్తుందని అన్నారు,గత ఎన్నికల సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గొర్రెల మేకల పెంపకం దారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాసభలలో వృత్తి దారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ మండల అధ్యక్షులు బీమనగోని బాలరాజ్ యాదవ్, నాయకులు గజ్జి పాండు ఎర్రగోని మల్లేష్ జంగయ్య బెడద రమేష్ బెడద జంగయ్య అరిగే బీరప్ప గుణమోని ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.




# అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుకు కాంగ్రెస్ లీగల్ సెల్ కృషి

న్యాయవాదులు ఐక్యతతో తమ సమస్యలను పరిష్కరించుకోవాలి టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్, (జులై 15)సూర్యాపేట: అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుకు లీగల్ సెల్ కృషి చేస్తుందని టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రం తిరుమల గ్రాండ్ లో మంగళవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అహర్నిశలు పాటుపడుతుందని అన్నారు. సమాజానికి అండగా ఉంటూ హక్కుల పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు పౌరుల జీవనానికి ఇతోధికంగా దోహదపడుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎంతో సుదీర్ఘమైన చరిత్ర ఉందని లీగల్ సెల్ విభాగం ఐక్యతతో సంఘటితంగా టీం వర్కుతో కొత్త కమిటీలు ఏర్పాటు చేసుకునే దిశగా వెళ్లాలని ఆకాంక్షించారు. న్యాయవాదుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పేద ప్రజలకు న్యాయం అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్ ఉమాశంకర్, రాష్ట్ర సెక్రటరీ మూమీన్ రోషన్, రాష్ట్ర కన్వీనర్ నిమ్మరబోయిన నవీన్, ఏ ఎల్ యు జిల్లా సెక్రెటరీ సీనపల్లి సోమేశ్వర్, మారపాక వెంకన్న, షఫీ ఉల్లా, బత్తిని వెంకటేశ్వర్లు, ఈశ్వర్ కుమార్, టేకులపల్లి శ్రీనివాసరావు, దోరేపల్లి రమేష్, కోనం రఘురామయ్య, పసల బాలరాజు, పత్తిపాక రాధాకృష్ణ, నవీన్, విజయ్, అనంతుల సందీప్ గౌడ్, కుంభం రణధీ, సైదులు గౌడ్, సుధాకర్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు మున్నూరుకాపు సంఘం ఒక రోజు ఓరియేంటేషన్ శిక్షణా శిబిరంలో ప్రసంగం

ప్రజాగొంతుక/ హైదరాబాద్/ జూలై/ 15



ఐక్యత, క్రమశిక్షణ,పట్టుదల, కార్యదీక్షతో ముందుకు సాగితే బహుజనులకు రాజ్యాధికారం సిద్ధించడం తథ్యమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. ఇందుకుగాను మనమందరం మరింత ఐకమత్యంతో ఇతర కులాల వారితో స్నేహంగా,పరస్పర సహకారంతో స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుద్దామని పిలుపునిచ్చారు. మున్నూరుకాపు సంఘం తెలంగాణ ఆధ్వర్యాన మంగళవారం ఒకరోజు ఓరియేంటేషన్ శిక్షణా శిబిరం ఏర్పాటైంది. హైదరాబాద్ చందానగర్ లోని సుప్రజా హోటల్ లో జరిగిన ఈ కార్యక్రమం సంఘం అధ్యక్షులు సర్ధార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ అధ్యక్షత వహించగా,ఎంపీ రవిచంద్ర, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర సంఘం జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలకు దిశానిర్దేశం చేశారు. మన సంఘంలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారున్నారని,అందరి సహకారంతో ఎన్నికలు విజయవంతంగా జరిగాయని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినందున మూడేళ్ల వరకు అటువైపుగా ఆలోచించకుండా సంఘం బలోపేతానికి, అభ్యున్నతికి పని చేద్దామన్నారు. పదవుల కోసం కాకుండా పని చేయడంపైనే దృష్టి సారించవలసిందిగా ఎంపీ వద్దిరాజు పలు సూచనలు చేశారు. దేశవ్యాప్తంగా జనగణన,కులగణన జరిగిన తర్వాత చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్స్ మహిళలతో పాటుగా అమలు కావడం అనివార్యమని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. ఆ ఫలాలను అందిపుచ్చుకునేందుకు మనమందరం సంసిద్ధంగా ఉండాలన్నారు. మన సంఘం అపెక్స్ కౌన్సిల్ సభ్యులు వీ.ప్రకాష్,సీ.విఠల్,రౌతు కనకయ్యల నేతృత్వంలో భారత రాజ్యాంగం మాదిరిగా మంచి విధి విధానాలను రూపొందించుకున్నదని ఎంపీ రవిచంద్ర వివరించారు. నాగార్జునసాగర్ లో జరిగిన రెండు రోజుల శిక్షణా శిబిరం గురించి తెలుగు రాష్ట్రాలలో గొప్ప చర్చకు దారితీసిందని ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. ఇదేవిధమైన శిక్షణా శిబిరాలు మున్ముందు మరిన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ శిబిరంలో అపెక్స్ కౌన్సిల్ సభ్యులు వీ.ప్రకాష్,సీ.విఠల్,రౌతు కనకయ్య, సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్,ప్రముఖ కవి, రచయిత జూలూరు గౌరీశంకర్ తదితర ప్రముఖులు మాట్లాడారు. కార్యక్రమంలో అపెక్స్ కౌన్సిల్ సభ్యులు గాలి అనిల్ కుమార్, మీసాల చంద్రయ్య,సత్తు మల్లేష్, సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, కోశాధికారి కంచె సత్యనారాయణ, కార్యనిర్వహక అధ్యక్షులు డాక్టర్ జే.ఎన్.వెంకట్,చల్లా హరిశంకర్,బుక్కా వేణుగోపాల్,మహిళా విభాగం అధ్యక్షురాలు బండి పద్మక్క,బత్తుల సిద్ధేశ్వర్, లవంగాల అనిల్,వాసాల వెంకటేశ్వర్లు తదితర ప్రముఖులు ప్రసంగించారు. ఈ సందర్భంగా కాచిగూడ మున్నూరుకాపు విద్యార్థి వసతిగృహాన్ని, స్థలాన్ని దేవాదాయ, ధర్మాదాయ శాఖ నుంచి విముక్తి చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ సర్ధార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అపెక్స్ కౌన్సిల్ సభ్యులు,సుప్రజా గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత తూడి ప్రవీణ్,జూలూరు గౌరీశంకర్ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","జై మున్నూరుకాపు జైజై మున్నూరుకాపు","వర్ధిల్లాలి వర్ధిల్లాలి మున్నూరుకాపుల ఐక్యత వర్ధిల్లాలి"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.



# ఘనంగా ప్రజా గొంతుక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్. పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం టీ.జే.ఏం.యు యూనియన్ స్టేట్ మాజీ జాయింట్ సెక్రటరీ. ప్రజా గొంతుక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్. స్వేచ్ఛ క్లబ్ మాజీ అధ్యక్షులు వలబోజు సుదర్శన చారి పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసే కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా వలబోజు సుదర్శన చారి మాట్లాడుతూ.నా పుట్టినరోజు సందర్భంగా నాకు శుభాకాంక్షలు చెప్పిన శ్రేయోభిలాషులకు అధికారులకు పార్టీ నాయకులకు పాత్రికేయ మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.నిర్భయ వార్తా చర్ల మండల రిపోర్టర్ జంగాల సత్యనారాయణ.జనసేన మండల నాయకులు కజ్జం చక్రపాణి మిర్తిపాటి రాము.దేసు నవీన్. దొడ్డి లవన్. విజయ్ గణేష్. తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## తోటి సహచరుడు మృతి పట్ల అగ్రి ఎంప్లాయిస్ వారి రూ,1,47,000/- ఆర్థిక సహాయం.



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం రూప్ నారాయణపేట గ్రామానికి చెందిన రాపర్తి రాజు రోడ్ ఇటీవల యాక్సిడెంట్ లో ప్రమాదవశాత్తు మరణించిన గా రాపర్తి రాజు యొక్క తోటి తెలంగాణ అగ్రి ఎంప్లాయిస్ తరుపున మిత్రుని కి సహాయం 1,47000/ రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు. వారికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## కాగజ్ మద్దూర్ లో ఘనంగా కొత్త పీర్ సవారీ



ప్రజా గొంతుక//నర్సాపూర్ జులై15// నర్సాపూర్ మండల పరిధిలోని కాగాజ్ మద్దూరు గ్రామంలో మంగళవారం నాడు కొత్త పీర్ సవారిని కుల మతాలకతీతంగా సోదరా భావంతో జరుపుకున్నారు. కొత్త పీర్ సవారీ సందర్భంగా ప్రతి ఏటా ఎలా జరుపుకుంటామో అదే విధంగా ఈ సంవత్సరం కూడా కొత్త పీర్ జాతరను ఘనంగా జరుపుకున్నారు. జాతర నేపథ్యంలో మండలంలోని పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై పీర్లకు ఊదు బెల్లం సమర్పించి తమ తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కొత్త పీర్ సవారీ సందర్భంగా గ్రామ ప్రజలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పీర్లను దర్శించుకున్నారు.

# బీసీల మహా ధర్నాలో పాల్గొన్న ప్రేమ్ కుమార్ గౌడ్







బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) ఇందిరా పార్క్, హైదరాబాద్బీసీ రాజకీయ హక్కుల సాధన కోసం బహుజన గళం వచ్చే స్థానిక సంస్థల్లో 42% పర్సెంట్ రిజర్వేషన్ చట్టబద్ధత కోసం బీ.సీ లకు రాజ్యాంగబద్ధమైన ప్రాతినిధ్యం కల్పించాలన్న సంకల్పంతో, బీ సీ కుల సంఘాల జెఎసి ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంలోహైదరాబాద్ ఇందిరా పార్క్ లో నిర్వహించిన బీసీ మహాధర్నా గంభీరంగా జరిగింది.ప్రతి సభలో బి.సి. రిజర్వేషన్లు ప్రతి బల్లపై పార్లమెంట్ లో బి.సి. చర్చబీసీ కుల సంఘాల జెఎసినాయకత్వం ఏక్తా శక్తి భరోసాస్థానిక సంస్థలలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్ ఈ ధర్నాలో కేంద్ర బిందువైంది. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, మండల పరిషత్తులు, కార్పొరేషన్లు వంటి ప్రతి స్థానిక సంస్థలో బీసీలకు సరైన స్థాయిలో రాజకీయ హక్కు కల్పించాలి. బీ.సీ వర్గాలు ఓటు వేయడానికే పరిమితమవకూడదు పాలనలో భాగస్వామ్యం కలిగి ఉండాలి అనే స్పష్టమైన సందేశం వెలువడింది. రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు బీ.సీ ల జనాభాకు అనుగుణంగా, కనీసం 42% రిజర్వేషన్లు రాజకీయ, పాలనా వ్యవస్థలో కల్పించాలని డిమాండ్ చేశారు.ఇది ఓ సామాజిక ఉద్యమం కాదు ఇది రాజకీయ సమానత్వం కోసం సాగుతున్న న్యాయ పోరాటం. ఈ కార్యక్రమంలో యువనేత రవీందర్ యాదవ్ , ఏఎంసి మాజీ చేర్మెన్ లక్ష్మీనారాయణ గౌడ్ ,యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్, కొత్తపేట మాజీ సర్పంచ్ నవీన్ , మాజీ ఎంపీటీసీ మల్లేష్ , మాజీ సర్పంచ్ శ్రీను , గణేష్ , నరేష్ , దశరథ్, సుభహాన్ , శ్రీశైలం , అరవింద్ , అసిఫ్ , భాస్కర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# పల్లా కృషితో నిరుపేద కుటుంబాలకు

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరు



మద్దూరు మండలం:ప్రజాగొంతుక ప్రతినిది:(ఏలూరు బాలకృష్ణ) జులై:15: సిద్దిపేట జిల్లా, దూల్మిట్ట మండలం, జాలపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబాలకు పల్లా రాజేశ్వర్ రెడ్డి కృషితో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవడం జరిగిందని అంటూ, ఆ శుభ సందర్భంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ గ్రామ ప్రజల తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా అర్హులైన నిరుపేద కుటుంబ లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వాస్తవానికి పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ నియోజకవర్గ ప్రజలకు దేవుడు ఇచ్చిన గొప్ప వరమని అన్నారు, అదేవిధంగా వారి చికిత్స అనంతరం తన నివాసంలో విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించినప్పటికి, విశ్రాంతి రిత్య మనిషి అక్కడే ఉన్నా తన మనసుని మాత్రం ప్రజల పై పెడుతూ, కేవలం ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం ఆలోచించే ఏకైక నాయకుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి అని ప్రజలకు తెలియజేశారు. రానున్న ఎన్నికలలో బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పార్టీ కుటుంబ సభ్యులకు, కార్యకర్తలకు, గ్రామస్తులకు, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాగుల సంపత్,బీ ఆర్ ఎస్ మండల నాయకులు తాటికొండ కృష్ణమూర్తి, కో అప్షన్ సభ్యులు పాలెపు సత్యనారాయణ, వార్డ్ సభ్యులు గొడుగు జంపన్న, గంగుల సత్తయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు నాగులపల్లి కుమార్, యూ.పీ.ఎస్ ఎక్స్ చైర్మన్ తుపాకుల యాదగిరి, కార్యకర్తలు నాగులపల్లి మల్లేశం, పోతిరెడ్డి శ్రీనివాస్, మెతుకు భాస్కర్, మరియు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పోత్కపల్లి విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన...







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొత్కపల్లిలో మంగళవారం విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కల్పించుటకు పాఠశాల హెడ్ బాయ్, హెడ్ గర్ల్, హౌజ్ కెప్టెన్లకు బ్యాలెట్ పద్ధతిలో రహస్య ఎన్నిక నిర్వహించారు. విదార్థుల నామినేషన్, విత్ డ్రా లతో సహా ప్రతి కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిర్వహించే పద్ధతిలో రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహించారు.ఈ ఎన్నికల్లో హెడ్ బాయ్ గా అజ్విత్ ,హెడ్ గర్ల్ గా శ్రీవల్లిరెడ్ హౌజ్ గర్ల్ కెప్టెన్ గా నందితా రెడ్డి,రెడ్ హౌజ్ బాయ్స్ కెప్టెన్ గా లోకేష్యెల్లో హౌజ్ గర్ల్ కెప్టెన్ గా శ్రీనిత్య, యెల్లో హౌజ్ బాయ్స్ కెప్టెన్ గా సాయిప్రసాద్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలు కాబట్టి వారికి ఎన్నికల పట్ల పూర్తి అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో మాక్ పోలింగ్ నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై. శ్రీనివాస్, పి. భద్రయ్య, ఎన్. శ్రీనివాస్, రఘుపతి, వి. రామకృష్ణ, అమృత కిషోర్,జి. రని, తోట రవిందర్, పద్మావతి, ఇట్టం శ్రీనివాస్, హరికృష్ణ, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులకు

## మాదిరి ఎన్నికల నిర్వహణ...



92% పోలింగ్ సర్పంచ్ గా ఎన్నికైన కె.కేశవర్ధన్... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 15 (ప్రజా గుంతక): ప్రజల కొరకు , ప్రజల చేత, ప్రజలే పరిపాలించుకునే విధానమే ప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులను ఎన్నుకుంటారు. దీనిని సాధ్యపరచేది ఎన్నికల వ్యవస్థ. ఎన్నికలు అంటే ప్రజల అభిప్రాయాన్ని తెలియజేసే గొప్ప సాధనం. ప్రతి ఓటర్కి తన నాయకుడిని ఎంచుకునే హక్కు ఉంటుంది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో చాలా కీలకం. ఓటుతో ఓ వ్యక్తి దేశభవితవ్యాన్ని తీర్చిదిద్దే శక్తిని పొందుతాడు. ఇలాంటి ప్రజాస్వామ్య వ్యవస్థ పది కాలాల పాటు మనుగడ చెందాలంటే ప్రతి ఓటరు నిజాయితీగా, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా , సరైన నిర్ణయంతో తన ఓటు హక్కును వినియోగించుకోవాలి అని ప్రధానోపాధ్యాయుడు నరేశ్ అన్నారు.నేటి విద్యార్థే రేపటి ఓటరు. సమీప భవిష్యత్తులో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న కారణంగా, విద్యార్థులకు ఎన్నికల మరియు పోలింగ్ నిర్వహణ పై అవగాహన కలగడానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అమరవాయిలో గ్రామ సర్పంచ్ మరియు వార్డ్ సభ్యుల మాదిరి ఎన్నికలు మొత్తం ఎన్నికల రిటర్నింగ్ అధికారి నసీమా ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. నిర్వహించడం జరిగింది. ఓటును తప్పకుండావినియోగించుకోవలసిన ఆవశ్యకత , ఎన్నికల నోటిఫికేషన్,ఓటరు జాబితా, నామినేషన్,ఉపసంహరణ, ఎన్నికల గుర్తులు, ప్రచారాలు,ప్రచార సమయం, ఎన్నికల ఖర్చు, ఎన్నికల నేరాలు , అభ్యర్థి,ఏజెంట్,ఓటు వేయు విధానము, బాలట్ పేపర్, హెల్ప్ డెస్క్,పోలింగ్ అధికారులు, ఓటరు ధృవీకరణ పత్రాలు, బూత్ లెవెల్ అధికారి ( బి ఎల్ ఓ), ఓటరు స్లిప్పు, ప్రత్యేక అవసరాలు గల ఓటర్లకు గల సౌకర్యాలు, కౌంటింగ్ ,ఎన్నికల ఫలితాలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఎలాంటి ఎన్నికల నేరాలు జరగకుండా చూసిన విద్యార్థుల పోలీసింగ్ వ్యవస్థ, ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి సహాయ పడే విధానం , సెల్ఫీ పాయింట్, హెల్ప్ డెస్క్ లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సిఐగా ఉదయ్ కిరణ్, ఎస్సైగా గా, త్రివేణి, ప్రిసైడింగ్ అధికారులుగా వాగ్దేవి, అనురాధ, చైతన్య, నవ్యశ్రీ, మీనాక్షి లు, డాక్టర్ గా సుష్మిత, రాధిక వ్యవహరించారు.330 ఓట్లకు గాను 304 ఓట్లు అనగా 92% ఓట్లు పోలయ్యాయి. చల్లని ఓట్లు 12, నోట కు ఒక ఓటు రావడం జరిగింది. విద్యార్థులే కౌంటింగ్ సిబ్బంధిగా వ్యవహరించడం కొసమెరుపు.మాదిరి ఎన్నికలలో 214 ఓట్లతో సర్పంచ్ గా కేశవర్ధన్, వార్డ్ మెంబర్ లుగా శివ కుమార్, రవి తేజ, శివ,చరణ్ , హర్ష లుఎన్నికయ్యారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు విష్ణు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అక్షితుడు , సుమలత, అనిత, ఋషి రాజు, ధనుంజయ, సరిత,ఆనంద్,రవి కుమార్ , అరుణ రాణి , ఈరన్నల సహకారంతో విజయవంతంగా మాదిరి ఎన్నికలు నిర్వహించారు.



# బసవతారక నగర్ బస్తి వాసులకు...

ఇళ్లను నిర్మించి ఇవ్వాలి శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 15 (ప్రజాగొంతుక) : పేదల నివాసాల స్థలాల్లోనే బసవతారక నగర్ బస్తి వాసులకు ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని అఖిల భారత ప్రజాతంత్ర సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలి డివిజన్ గౌలిదొడ్డి పరిధిలోని బసవతారక నగర్ బస్తి వాసులు ఏర్పాటు చేసిన దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద ప్రజలు నివసిస్తున్న ప్రజలకు కావలసిన నివాస స్థలాన్ని ఇక్కడే ఇచ్చి వారికి ఇండ్లు కట్టుకునేందుకు ప్రభుత్వం సాయం చేయాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వామపక్ష పార్టీలు ఆధ్వర్యంలో అనునిత్యం పేదల పక్షాన పోరాటం నిర్వహిస్తూనే ఉన్నామని వారు గుర్తు చేశారు. పేదల పక్షాన అనునిత్యం పోరాటం చేసే ఎర్రజెండాను ప్రజల వద్దకు మరింత ముందుకు తీసుకెళ్తామని వారు తెలిపారు. బసవతారక నగర్ ప్రజలపై కొంతమంది పాలకపక్ష నాయకులు ప్రతిపక్ష నాయకులు వారిపై కపట ప్రేమ కురిపిస్తూ వారి ఇంటి స్థలాన్ని కాజేయాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఏ పార్టీ ఎవరి పక్షాన పోరాడుతారో గుర్తుంచుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ వామపక్ష సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆలూరు గ్రామంలో బేటి బచావో భేటీపడావో కార్యక్రమం

**ప్రజా గొంతుక న్యూస్ రాయికల్**





జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మహిళా సాధికారత బృందం వారు, నిర్వహిస్తున్న భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా , కార్యక్రమం పేరు అంకురం అందులో భాగంగా ఈరోజు రాయికల్ మండలం ఆలూరు పాఠశాల లో ఉన్న పిల్లలికి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం బృందం వారు మాట్లాడుతూ,లింగ సమానత్వం గురించి మరియు లింగ వివక్షత గురించి, మగ పిల్లలకి లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యత గురించి, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం మరియు పరిష్కార) చట్టం - 2013 , మానసిక ఆరోగ్యం గురించి, చదువులలో అధిక ఒత్తిడిని ఎలా జయించాలి అనేదాన్ని గురించి మరియు ఋతు పరిశుభ్రత పై అవగాహన ,భేటీ బచావో భేటీ పడావో, గురించి వివరించడం జరిగింది ,ప్రతి బాలికను చదివించాలని విద్య తోనే మహిళా సాధికారత సాధ్యమని పేర్కొన్నారు, ఆడపిల్లలకి ఉన్నత విద్యా చదివించడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించడం జరిగింది ఆడపిల్లల పైన వివక్షత, ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత గురించి, మరియు చదివించాలి అనే విషయాలు చెప్పడం జరిగింది, హక్కులు చట్టాల గురించి కూడా వివరించడం జరిగింది, మహిళ హక్కులు మరియు రక్షణల గురించి,మరియు వారికి కెరీర్లో ఎలా ఎదగాలి అనే దాని గురించి వివరించడం జరిగింది,%ఖాజుూ% చట్టం గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ సర్వీసెస్ గురించి,సఖి అందించే సేవలు గురించి, సైబర్ నేరాల గురించి, వాటి వలన కలిగే అనర్ధాల నుండి ఎలా బయటపడాలి విషయాలు వివరించడం జరిగింది, 181,1098, చైల్డ్ హెల్ప్ లైన్ మరియు తదితర హెల్ప్ లైన్స్ గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విజయ భాస్కర్ హెడ్ మాస్టర్ జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం ,జెండర్ స్పెషలిస్ట్ స్వప్న,గౌతమి, సఖి కేంద్ర బృందం శారద ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు , విద్యార్థులు, పాల్గొనడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 16 జులై 2025

# షార్ట్ సర్క్యూట్.తో. మంటలు చెలరేగడంతో లారీ దగ్ధం



వలిగొండ జులై 15 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని నాతాల గూడెం గ్రామ శివారులో సోమవారం అర్ధరాత్రి ప్లాస్టిక్ లోడుతో వెళుతున్న లారీ షార్ట్ సర్క్యూట్తో మంటలు చెలరేగడం గమనించిన లారీ డ్రైవర్ రైసుల్ జూన్ ఫకర్ గమనించి లారీ నుంచి దూకి ప్రాణాలను రక్షించుకున్నానని మంగళవారం వలిగొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ విలేకరులకు తెలిపారు లారీ ప్లాస్టిక్ వస్తువులు పూర్తిగా దగ్ధం అయ్యాయని లారీ డ్రైవర్ రసూల్ జూన్ ఫకర్ తెలిపారు దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు

# ఎమ్మెల్యే గాంధీని కలిసిన సాయినగర్ డబుల్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

**శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 15 (ప్రజాగొంతుక) :**




హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై మంగళవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమరి ఆధ్వర్యంలో తమకు సాయి నగర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించినందుకు చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీకి వారు కృత్ఞతలు తెలిపారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంనకు ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని, విధీ దీపాలు ఏర్పాటు చేయాలని, సీసీ రోడ్డు ను వేయాలని, మంచి నీటి బోరు ఒకటి వేయించాలని ఎమ్మెల్యే గాంధీని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో పర్యటిస్తానని, చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని, కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. అన్ని రకాల మౌలిక వసతులు కలిపిస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని దశల వారిగా పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని అన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుదేశ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శ్రవణ్ కుమార్, జనరల్ సెక్రటరీ చంద్రయ్య, జాయింట్ సెక్రటరీ సక్రూ, ట్రెజరర్ నర్సింహ రెడ్డి, అడ్వైజర్లు శ్యామ్, నర్సింలు, ఎక్జిక్యూటివ్ మెంబర్లు కూర్మయ్య,మహేందర్, సాయిరాం, సూర్య, మెంబర్స్ , శ్రీను,అర్జున్, దుర్గయ్యా, నికరణ, శంకర్, సాయి కుమార్, నవీన్, రాజు, యేసు, మోజేశ్, జైపాల్,సునీల్, రాములు, క్రాంతి, అభిలాష్, ఆనంద్, సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.




# కోరుట్ల నూతన ఎస్సై కి సన్మానం


ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల కోరుట్ల పట్టణానికి ఇటీవలే ఎస్సైగా వచ్చి,బాధ్యతలు స్వీకరించిన చిరంజీవి ని కోరుట్ల. మండల పార్టీ బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు,కల్లూరు తాజా మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ మాజీ సర్పంచ్ కోరేపు రవి,ఐలాపూర్ మాజీ ఉపసర్పంచ్ బాబురావు, టిఆర్ఎస్ నాయకులు చిత్తారి ఆనంద్,నూట్పల్లి ముత్తయ్య, అర్బన్ తదితరులు పాల్గొన్నారు.

# నిక్కచ్చికత కు, నైతిక విలువలకు టియూడబ్ల్యూజె పని చేస్తుంది.



టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాటి మధుగౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- నిక్కచ్చికతకు, నైతిక విలువలకు టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) సంఘం పనిచేస్తుందని టి యు డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధుగౌడ్ అన్నారు.అచ్చంపేట నియోజకవర్గంలోని ఉమామహేశ్వర పుణ్యక్షేత్రమైన ఆలయ ప్రాంగణంలో నాగర్ కర్నూల్ జిల్లా నూతన కమిటీ మొదటి కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ హాజరయ్యారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు పి విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. సమావేశ కార్యదర్శి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, జర్నలిస్టుల ప్రయోజనాలను కాపాడే విషయంలో రాజీలేని పోరాటం చేస్తుందని, ఏ ప్రభుత్వానికి వత్తాసు పలకబోదని అన్నారు. నైతిక విలువలతో కూడిన జర్నలిజం కావాలనుకునేవారు అది రాజకీయ పార్టీలకైనా,ఇతరులకైనా ఐజేయు అవసరం ఉంటుంది తప్పా,ఏ రాజకీయ పార్టీ కొమ్ముకాసే అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. నూతనంగా ఏర్పాటు అయిన జిల్లా కమిటీ నియోజకవర్గాలవారీగా జర్నలిస్టులకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని సూచించారు. జిల్లా అధ్యక్షులు పి విజయకుమార్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి సమస్యల పరిష్కారానికి ప్రతి సభ్యుడు కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ యూనియన్ పటిష్టత విషయంలో, సమస్యల పరిష్కార విషయంలో జర్నలిస్టులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. జిల్లా మాజీ అధ్యక్షులు గోలి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ యూనియన్ పటిష్టత ఒక అధ్యక్ష కార్యదర్శులదే కాదని ప్రతి ఒక్కరు సహకారం అవసరమని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కొత్త కార్యవర్గం యూనియన్ భవనం కోసం కృషి చేయాలని పలువురు వక్తలు కోరారు. ఈ సమావేశంలో మొత్తం పది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇందులో నాగర్ కర్నూల్ జిల్లా లోని ఉమామహేశ్వర క్షేత్రం తో పాటు అన్ని ప్రధాన ఆలయాల్లో ఉమ్మడి జిల్లా లో ఉన్న గుర్తింపు కలిగిన జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత ప్రత్యేక దర్శనం కల్పించాలని ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి, ఈవో శ్రీనివాసరావు లకు వినతి పత్రం అందజేశారు. నల్లమల్ల ఫారెస్ట్ లో గల అన్ని చెక్ పోస్టులలో ఉమ్మడి జిల్లాలోని జర్నలిస్టులకు టోల్ టాక్స్ ను మినహాయించాలని జిల్లా అటవీశాఖ అధికారికి వినతి పత్రం ఇవ్వాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కర్ణయ్య,జిల్లా నాయకులు ,కార్యవర్గ సభ్యులు, మూడు నియోజకవర్గాల అధ్యక్ష,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకై ఆర్థిక సహాయం అందజేసిన...

– నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 15 (ప్రజాగొంతుక): గద్వాలజిల్లా కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో మల్దకల్ మండలంలోని మల్లెందొడ్డి గ్రామంలో నూతన వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకై వాల్మీకి గ్రామ నాయకులకు నేడు జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ తమ వంతు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు మరియు వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కప్లాపూర్ లో ఘనంగా పోచమ్మ బోనాలు

గండీడ్ జులై 15 ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ మండలం కప్లాపూర్ గ్రామంలోగౌడ సంగం ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఎల్లమ్మ బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి గ్రామంలోని మహిళలు భక్తి శ్రద్ధలతో బోనపు కుండలతో బైలెల్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. కార్యక్రమం లో గౌడ సంగం అధ్యక్షులు మొగుల్లయ్య గౌడ్, చెంద్రాయుడు గౌడ్, భీమయ్య గౌడ్,రాములు గౌడ్, గోపాల్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణయ్య గౌడ్,సత్యయ్య గౌడ్, వెంకటయ్య గౌడ్ బాబు గౌడ్, రవి టీచర్, రాజు కుమార్ టీచర్, బాలరాజ్ గౌడ్, మల్లేష్ గౌడ్,పాండు గౌడ్, నందు గౌడ్, మోహన్ గౌడ్ మరియు గౌడ సంగం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా పోలమ్మ తల్లి పండుగ మహోత్సవం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం : మండలంలో గల లక్ష్మీనగరం గ్రామంలో కొలువై ఉన్న గ్రామ దేవతలైన మరిడమ్మ, పోలమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్లను ప్రతి రెండేళ్లకు ఒకసారి గ్రామస్తులు అంగరంగ వైభవంగా గ్రామ దేవతల పండుగ ఘనంగా నిర్వహిస్తారు. దీనిలో భాగంగా ఈ ఏడాది నిర్వహిస్తున్న పండుగలు గడిచిన ఆదివారం మరిడమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. మంగళవారం రెండో జాతరగా పోలమ్మ తల్లి పండుగను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారి పూజ మందిరం వద్ద అమ్మోరు తల్లులు వేపాకు రెబ్బలతో డప్పు, సన్నాయి వాయిద్యాలకు నృత్యాలు చేశారు. తల్లులకు ముఖమంతా పసుపు రాసి కుంకుమ బొట్టు పెట్టి నిండు బిందెలతో మంగళ స్నానాలుగా జలాభిషేకం నిర్వహించారు. అలాగే తల్లులకు సాంబ్రాణి పొగను సమర్పించి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి అఖండ జ్యోతిని గ్రామ పురవీధుల్లో అమ్మోరు తల్లులు అంగరంగ వైభవంగా ఊరేగించి భక్తుల ఇంట పూజలను అందుకున్నారు. జాతర తుది అంకంగా స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో గల గంగోలు చెరువు వద్ద ఉన్నటువంటి పోలమ్మ తల్లి వృక్షానికి ప్రత్యేకంగా పూజలను నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ రెడ్డి సభ్యులు హరిబాబు, గోసుల వెంకటేశ్వరరావు, కృష్ణారెడ్డి, అప్పన్న, తాతారావు, అంజి, రాము, రాంబాబు,సుధాకర్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.



# నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త ను సన్మానించిలయన్స్ క్లబ్ మిత్రులు

ప్రజా గొంతుక న్యూస్ 15 07 2025 మెదక్ జిల్లా వెల్దుర్తి సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తూప్రాన్ ముద్దు బిడ్డ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త ను మంగళవారం ఉదయం తూప్రాన్ చెగుంట లయన్స్ క్లబ్ మిత్రులు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి స్వీట్ తినిపించి ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వెటర్నరీ సెక్రెటరీ లయన్ డాక్టర్ లింగమూర్తి, తూప్రాన్ లయన్స్ క్లబ్ లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజు, లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, జోన్ చైర్మన్ లయన్ సుఖేందర్, చెగుంట లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ శంభుని శ్రీనివాస్, సెక్రెటరీ లయన్ నాగరాజు, లయన్ నరసింహా రెడ్డి, చిరంజీవి, ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ యజమాని సైనతు హుస్సేన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# స్నేహితుడికి కుటుంబానికి ఆర్థిక సహాయం



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ భూపతిపూర్ గ్రామానికి చెందిన కండ్ల భూమయ్య కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా మృతుని కుమారుడు రంజిత్ తో చదువుకున్న 2006-07 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు కలిసి మృతుని కుమారునికి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరు మాట్లాడుతూ స్నేహమంటే ఆనందం ఉత్సాహంలో గడిపే సమయంలో మాత్రమే కాకుండా కష్టాల్లో కూడా భరోసా కల్పించడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్, శ్రావణ్, గంగాధర్, రాజకుమార్ పాల్గొన్నారు

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.....

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి: ఇరుకల్ల వీరేశం



ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.టీబీ ముక్త్ భారత్, గర్భిణీ మహిళల ఆరోగ్యం, సీజనల్ వ్యాధుల నియంత్రణ అంశాలపై చర్చించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మన జిల్లాలో ఎక్కడ డెంగ్యూ, మల్లేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లోని 50 ఇండ్లకు ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం క్రింద లక్షణాలు గల ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షల నిర్వహించాలని అన్నారు. 102 వాహనాల ద్వారా గర్భిణీ మహిళలకు సకాలంలో చెక్ అప్ జరిగేలా చూడాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో అధికంగా సీజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొదటి కాన్పు మహిళలకు మొదటి నుంచి సాధారణ ప్రసవాలు వైపు ప్రోత్సాహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గొల్లపెల్లి పోలీసుల మెరుపు దాడి

గొల్లపెల్లి జులై 15 ప్రజా గొంతుక (గాజుల ప్రభాకర్)జగిత్యాల గొల్లపెల్లి మండలం రాపల్లె గ్రామ శివారుణ మంగళవారం పేకాట ఆడుతున్నరానే సమాచార%శీ% మేరకుపేకాట స్థావరాలపై గొల్లపెల్లి పోలీసుల మెరుపు దాడి చేశారు.పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి నాలుగు సెల్ ఫోన్లను నాలుగు బైకులను నాలువేల రూపాయలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎసై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.



## ఫ్రెండ్స్ సీడ్స్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు

ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ: తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో అన్నదాత దిగాలు చెందుతున్న నేపథ్యంలో వర్షాలు కురిసి రైతుల పంటలు మంచి దిగుబడి ఇవ్వాలని ఫ్రెండ్స్ సీడ్స్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ జనగామ ఆధ్వర్యంలో యశ్వంతపూర్ ఎల్లమ్మ గుడి వద్ద ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే జలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో కావటి రమేష్,కత్తుల మురహరి,మల్లేష్,సత్తి రెడ్డి,నర్సింగ రమేష్,గాజులపాటి వీరోజీ,మోహన్,బొజ్జం లక్ష్మణ్, నర్సింగ కిరణ్,సుమన్ తదితరులు పాల్గొని వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల పంటలకు అత్యదిక దిగుభడులు రావాలని ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు.

# రాంపూర్ లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం



ప్రజా గొంతుక /మల్యాల మల్యాల మండలం రాంపూర్, రాజారాం ఎంపీటీసీ స్థానాల పరిధిలోని రాంపూర్, ఓగులపూర్, రాజారాం, నూకపల్లి బీఆరెస్ పార్టీ శ్రేణులతో స్థానిక సంస్థల సన్నాహక సమావేశంను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో రైతులకు 11 సార్లు రైతుబంధు దాదాపుగా 70 వేల కోట్ల రూపాయలు మరియు రైతు బీమా 24 గంటల ఉచిత విద్యుత్తు సకాలంలో ఎరువులు విత్తనాలు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా లక్ష రూపాయలు ఆసరా పెన్షన్లు 200 నుంచి 2016కు పెంచి ఇవ్వనైనది.అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామ్మోహన్ రావు, సాగర్ రావు, మధుసూదన్ రావు, జనగం శ్రీనివాస్, ఏడిపల్లి అశోక్, ట్రైదల శ్రీలత, పొన్నం సరోజన, బద్దం తిరుపతి రెడ్డి, బద్దం తిరుపతి, క్యాతం భూపతిరెడ్డి, బొంకురి వేణురావు, కమటం గంగరాజం, పొన్నం మల్లేశం, అమీర్, అల్లూరి అనిల్ రెడ్డి, భూసి గంగాధర్, కిష్టరెడ్డి, సుదర్శన్, మిట్టపల్లి దశరథం, జోగినిపల్లి శ్రీనివాస్ గౌడ్, ఆకుల నగేష్, తదితరులు పాల్గొన్నారు.





## కుటుంబ కలహాల పంచాయతీలో

# కత్తుల దాడికి ఇద్దరు మృతి..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి : ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలోని సుగ్లాంపల్లి గ్రామంలో జరిగిన కుటుంబ కలహాలు మంగళవారం రెండు నిండు ప్రాణాలను బలిగొనగా,మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.మౌటం లక్ష్మి,మారయ్య దంపతుల మధ్య చాలా కాలంగా కొనసాగుతున్న వివాదాలు తారాస్థాయికి చేరి,సామరస్య పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన పంచాయితీలో తీవ్ర ఘర్షణకు దారితీశాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పెద్దపల్లి పట్టణం శాంతినగర్‌కు చెందిన యువతి (భార్య) కుటుంబ సభ్యులు,ఓదెల మండలానికి చెందిన యువకుడు (భర్త) కుటుంబ సభ్యులు మంగళవారం సుగ్లాంపల్లిలో సమావేశమయ్యారు. భార్యాభర్తల మధ్య సయోధ్య కుదర్చడమే ఈ భేటీ ప్రధాన లక్ష్యం.అయితే,ఊహించని విధంగా ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి,తీవ్ర ఘర్షణకు దారితీసింది.ఈ ఘర్షణలో ఆగ్రహంతో ఊగిపోయిన అమ్మాయి తరపు బంధువులు,అబ్బాయి తరపు వారిపై కత్తులతో విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఒక యువకుడు అక్కడికక్కడే మరణించినట్లు సమాచారం. పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ వెల్లడించిన ప్రాథమిక వివరాల ప్రకారం, మరణించిన వారిలో భార్య సోదరుడి స్నేహితుడు రాఘవపూర్ కు చెందిన గాండ్ల గణేష్,భర్త సోదరుడు మోటం మల్లేష్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మరొకరిని తీవ్ర గాయాలతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.కుటుంబ కలహాలే ఈ దారుణానికి ప్రధాన కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.సమాచారం అందుకున్న వెంటనే పెద్దపల్లి డీసీపీ కరుణాకర్,ఏసీపీ జి.కృష్ణ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.వారి వెంట పెద్దపల్లి,సుల్తానాబాద్ సీఐలు ప్రవీణ్ కుమార్, సుబ్బారెడ్డి,ఎస్సై లక్ష్మణరావు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.




# బిసి డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలి

## పాల్గొన్న బచ్చన్నపేట మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం ఇందిరా పార్క్, హైదరాబాద్ వద్ద బిసిలతో ధర్నా నిర్వహించడం జరిగినది,ధర్నాకు బచ్చన్నపేట మండలానికి చెందిన బిసి మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తరలి వెళ్లడం జరిగినది. ధర్నాలో కామారెడ్డి లో చేసిన బిసి డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం బిసి లకు 42% రిజర్వేషన్ ఇస్తున్నాం అని చెప్పే ప్రభుత్వం వెంటనే అట్టి బిల్లుకు చట్టభద్దత కలిపించి అమలులోకి తీసుకురావాలని ఇట్టి రిజర్వేషన్ ను అన్ని రంగాలలో అమలు చేయాలని తీర్మానం చేయడం జరిగింది.ఇట్టి ధర్నా కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఎండి పిరోజ్ ,తాజా మాజీ ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, మాజీ ఎంపీటీసీల ల ఫోరమ్ అధ్యక్షులు దూడల కనుకయ్య గౌడ్, గూడెపు లతశ్రీ తిరుపతి గౌడ్, తాజా మాజీ సర్పంచ్ లు ముషిని సునీత రాజుగౌడ్,కోనేటి స్వామి, పిఎసిఎస్ డైరెక్టర్ బాలచందర్, నాయకులు కిష్టయ్య,ముషిని శ్రీశైలం గౌడ్,కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు, కుంటలు నింపాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం మంగళవారం రోజున సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో బసిరెడ్డి రెడ్డి రెడ్డి పల్లి కోడవటూరు గ్రామాలలో ఎండిపోయిన వరి పంటలను వరి నారులను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ గత రెండు మూడు సంవత్సరాల నుండి బచ్చన్నపేట మండలంలో వర్షాలు సక్రమంగా పడక భూగర్భ జలాలు అడుగంటిపోయి వేసిన వరి పంటలు గతంలో ఎండిపోయి అనేక అవస్థలు పడుతున్న ఈ వర్షాకాల సీజన్లో 40 శాతం కూడా రైతులు నాట్లు వేయలేదని వానాకాలం కోసం ఎదురుచూస్తూ పోసిన వరి నార్లు ముదిరిపోయి రైతులు నాట్లు వేయలేకఅనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారుకావున ప్రభుత్వం రైతులకు ప్రత్యామ్నాయ విధానాలు ఏర్పాటు చేయాలని ఉచితంగారైతులకు విత్తనాలు ఎరువులు అందించి ఆదుకోవాలని గోదావరి నీటిని దేవాదుల ప్రాజెక్టుల ద్వారా వెంటనే రిజర్వాయర్లు నింపి చెరువులు కుంటలు నింపాలని ప్రభుత్వాన్నికోరారువెంటనే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మండల కమిటీ సభ్యులు మీన్నలాపురం ఎల్లయ్య అన్నే బోయిన రాజు పర్వతం నరసింహులు రామగల అశోక్ బోడపట్ల బాలరాజు రాళ్ల బండి కనకచారి తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 16 జులై 2025

# బచ్చన్నపేట మండలంలో

# చెరువులు, కుంటలు నింపుతాం





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలో గోదావరి జలాలతో చెరువులు ,కుంటలు నింపుతామని చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం వారు మాట్లాడుతూ బొమ్మకూరు డ్యామ్ నుండి తపాస్పల్లి డ్యాంకు గత ఐదు రోజుల నుండి నీళ్లను విడుదల చేయడం జరిగిందని, ఇంకా సుమారు 15 రోజుల వరకు నీళ్లను విడుదల చేసి బచ్చన్నపేట మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో చెరువులను, కుంటలను నింపడమే లక్ష్యంగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ఇది రైతన్నల ప్రభుత్వమని రైతన్నల అభివృద్ధి కోసం 2 లక్షల వరకు రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలను అమలు చేసిందని, పేద ప్రజలకు సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ బిల్లు, ఆరోగ్యశ్రీ, సబ్సిడీ గ్యాస్, ఇలా అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి పథకాలను చూసి ఓర్వలేక మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులకు రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఈ సందర్భంగా నాయకులు జంగిటి విద్యనాథ్, ఆముదాల మల్లారెడ్డి, నిమ్మ కరుణాకర్ రెడ్డి, పిన్నింటి నారాయణరెడ్డి, గార్లపాటి మైపాల్ రెడ్డి, బొట్టు గణపతి, కట్కూర్ కాంగ్రెస్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ధరణి సమస్యలు పరిష్కరించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: ధరణి పోర్టల్ లోని భూ సమస్యలను పరిష్కరించాలని ఏవీఎస్పీ జిల్లా అధ్యక్షులు రేసు ఆదినారాయణమూర్తి అధికారులను కోరారు. ధరణి పోర్టల్ లో భూముల నమోదు ప్రక్రియలో భాగంగా అనేక తప్పులు జరిగాయని, పట్టాదారు పాసుపుస్తకాలపై భూమి హక్కు దారుల పేరు ఒకరి పేరుకు బదులుగా మరొకరి పేరు నమోదు కావడం, సర్వే నంబర్లు విషయంలో అనేక తప్పులు జరిగాయని ఇటువంటి సమస్యలను అధికారులు గుర్తించి త్వరితగతిన ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. అదేవిధంగా ఏవీఎస్పీ జిల్లా జాయింట్ సెక్రెటరీ సోందే మల్లు దొర మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు ఇటువంటి సమస్యల పరిష్కారం కోరుతూ తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా... ప్రజల సమస్యను అధికారులు పట్టించుకోవట్లేదని అన్నారు. కావున అధికారులు ఇకనైనా ధరణి పోర్టల్ లోని సమస్యలను గుర్తించి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని అధికారులను కోరారు.